ప్రజాశక్తి

బుధవారం 17 ఏప్రిల్ 2024 | 8 పేజీలు



తిరుపతి

చిత్తూరు

రేపటి నుంచి నామినేషన్ల స్వీకరణ

అభ్యర్థితో కలిపి ఐదుగురికే అనుమతి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 18వ తేదీన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అవుతుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 న ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల అవుతుందని, ఆరోజు నుంచీ నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. నామినేషన్ల దాఖలకు చివరి తేదీ 25వ తేదీ అని, 26న నామినేషన్లను పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ 29వ తేదీ అని, మే 13వ తేదీ పోలింగ్ జరుగుతుందని, జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలను వివరించారు. అభ్యర్థులు నామినేషన్ల దాఖలకు 13 రకాల డాక్యుమెంట్లను తీసుకురావాలని, అన్ని రకాల డాక్యుమెంట్లు సక్రమంగా ఉంటేనే నామినేషన్లను అనుమతించడం జరుగుతుందన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గం కోసం ఫారం–2ఎ, అసెంబ్లీ నియోజకవర్గం కోసం ఫారం–2బి సమర్పించాలని, నోటిఫైడ్ తేదీలలో ఉదయం

2 లో

ఎపిక్ కార్డులను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు :

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

ఎపిక్ కార్డులను పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా, ఒకవేళ పోస్ట్ నుండి రిటర్న్ అయిన వాటిని సంబంధిత బిఎల్వోల ద్వారా మాత్రమే సంబంధిత ఓటర్లకు అందజేయడం జరుగుతోందని ఇందులో

2 లో

తిరుపతి దాహార్తి తీరేనా..

- వర్షం పడకపోతే అంతే..!
- జూన్ వరకే తెలుగు గంగ
- వేసవికి ప్రత్యేక నిధులు నిల్
- మున్సిపాలిటీల్లో నీటి ఎద్దడి
- ఎస్ఎస్కెనాల్, గాలేరు నగరి ఊసేలేదు
- దశాబ్దాలుగా దృష్టిపెట్టని పాలకులు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుమలలో వరుణ యాగం చేయడం తప్ప, తిరుపతి కార్పొరేషన్‌లోనూ, జిల్లాలోని మున్సిపాలిటీల్లోనూ తాగునీటి సమస్య పరిష్కారానికి గత పదేళ్లుగా శాశ్వత ప్రాజెక్టుల ఊసే లేదు. ఈసారి వర్షాలు పుష్కలంగా కురుస్తాయని వాతావరణ శాఖ ముందస్తే ప్రకటించడంతో తిరుపతి జిల్లావాసులంతా ఊపిరి పీల్చుకోవాల్సిందే. ఎందుకంటే ఒకవేళ రెండు మూడు నెలలు వర్షం పడని పక్షంలో రోజుమార్చి రోజు పంపిణీ చేస్తున్న తెలుగుగంగ జూన్‌కే ఖాళీ అవుతుంది.. మూడు నాలుగు రోజులకోసారి వదిలితే ఎలాగో డిసెంబర్ వరకూ కల్యాణిడ్యాంను సర్దుబాటు చేసుకోవచ్చు. ప్రతి వేసవిలోనూ తాగునీటిపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రతిపాదనలు పంపి, వేసవికి ప్రత్యేక నిధులు తెప్పించుకుంటుంటారు. అయితే ఈ సారి సార్వత్రిక ఎన్నికల పుణ్యమా అని వేసవిలో తాగునీటి సమస్య ఉన్నచోట ప్రత్యేక నిధుల కేటాయింపే లేకుండా పోయింది. ఏదిఏమైనా జనసాంద్రత పెరిగి చెరువులు, కుంటలు మాయమవుతున్న తరుణంలో శాశ్వత ప్రాతిపదికన పూర్తవ్వాల్సిన సాగు, తాగునీటి కోసం అనుకున్న ఎస్ఎస్కెనాల్, గాలేరు–నగరి ప్రాజెక్టులకు కేటాయిస్తున్న నిధులు సిబ్బంది జీతాలకే సరిపోని పరిస్థితి. ఏళ్ల తరబడి ఈ ప్రాజెక్టులు పాలకుల మాటల్లో తప్ప చేతల్లో పూర్తి కాలేదు. తిరుపతి కార్పొరేషన్‌లో రెండు మూడు రోజులకోసారి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. తిరుపతి కార్పొరేషన్‌తో పాటు శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట, పుత్తూరు మున్సిపాలిటీల్లోనూ దాహార్తితో ప్రజలు విలవిలలాడుతున్నారు.

తిరుపతి కార్పొరేషన్‌లో...

ప్రైవేట్ ట్యాంకర్లు ఇష్టారాజ్యంగా ధరలు పెంచి వేలల్లో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. తాగునీటి కోసం తిరుపతి ప్రజానీకం రోజుకు రూ.25 క్యానుకు ఖర్చు చేయాల్సిందే. దాదాపు వెయ్యి రూపాయల పైనే

4 లో

తిరుపతి సిపిఎం కార్యాలయంలో ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర నాయకులు పి.హరినాథరెడ్డి

పక్కా ప్రణాళికతో తిరుపతి అభివృద్ధి

- ఇండియా వేదిక అభ్యర్థి పి.మురళికే మన ఓటు
- సిపిఎం, సిపిఐ సన్నాహక సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరగాలంటే ఇండియా వేదిక అభ్యర్థి పి.మురళి గెలిస్తేనే సాధ్యమని నాయకులు ఉద్ఘాటించారు. సిపిఎం, సిపిఐ సన్నాహక సమావేశం తిరుపతి ఎంబి భవన్‌లో జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాధ్‌రెడ్డి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి మాగంటి గోపాల్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, ఆమ్‌ఆద్మీ పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు నగేష్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందరాపు మురళి మాట్లాడుతూ ఇండియా కూటమి బలపరచిన సిపిఐ అభ్యర్థి పి.మురళిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రణాళిక లేకుండా స్మార్ట్‌సిటీ నిధులు వెచ్చించి రోడ్లు వెడల్పు చేస్తే అభివృద్ధి జరగదన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడే హడావిడిగా రోడ్లను వెడల్పు చేశారన్నారు. టిటిడి నిధులను తిరుపతి అభివృద్ధికి ఉపయోగించే ధైర్యం, దమ్ము ఉందా అని ప్రశ్నించారు. టిటిడిలో చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకున్న వారికి అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ప్రత్యేక హోదా, మన్నవరం ప్రాజెక్టులపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కార్పొరేటర్లకు కాసుల వర్షం కురిపించి కార్పొరేషన్‌ను అవినీతిమయం చేశారన్నారు. సాధారణ కార్మికుని స్థాయి నుంచి ప్రజాసేవలో రాజీలేని పోరాటాలు నిర్వహించి కేసులకు భయపడక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా శ్రమిస్తూ జిల్లా కార్యదర్శి స్థాయికి పి.మురళి ఎదిగారన్నారు. తిరుపతి అభివృద్ధి చెందితే యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనార్ధన్, విశ్వనాథ్, టి.సుబ్రమణ్యం, రాధాక్రిష్ణ, బండి చలపతి, నదియా, ఎన్‌డి రవి, జయచంద్ర, సాయిలక్ష్మి, వేణుగోపాల్, మాధవకృష్ణ, బుజ్జి, లక్ష్మీ, నరేంద్ర పాల్గొన్నారు.

ఎన్నికల పరిశీలకుల నియామకం

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్

జిల్లాలోని ఒక పార్లమెంటు, 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు కేంద్ర ఎన్నికల సంఘం అబ్జర్వర్‌లను నియమించింది. చిత్తూరు (ఎస్సీ) పార్లమెంటు నియోజకవర్గం అబ్జర్వర్‌గా శంకర్ ప్రసాద్ శర్మ, నగరి, జి.డి.నెల్లూరు(ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్‌గా కైలాశ్ వాంఖడే, చిత్తూరు, పూతలపట్టు(ఎస్సీ), పలమనేరు, కుప్పం అసెంబ్లీ నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్ ఎం.డి షాధిక్ అలం, పుంగనూరు, నగరి, జి.డి నెల్లూరు (ఎస్.సి) అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ ఎస్.శ్రీనివాస్ ఖన్నా, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రోహన్ ఠాఖుర్, నగరి, జి.డి నెల్లూరు, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలీస్ అబ్జర్వర్‌గా అరవింద్ హెచ్ సాల్వే నియమితులైయ్యారు.

రేపు శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల కోటా విడుదల

(వార్త జనరల్ పేజలో..)

శిరోముండనం కేసులో శిక్ష దళితుల విజయం : ఆర్‌పిఐ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్ : శిరోముండన కేసులో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులతో పాటు మరో ఎనిమిది మందికి శిక్ష పడటం దళితుల విజయమని ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు పి.అంజయ్య అన్నారు. 28 సంవత్సరాల క్రితం తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం మండలం వెంకటాయపాలెంలో ఐదుగురు దళితులను చిత్రహింసకు గురిచేసి, ఇద్దరికి శిరోముండనం చేసిన ఘటనలో విశాఖ ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ జిల్లా జడ్జి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులతో పాటు, తొమ్మిది మందికి 18 నెలల జైలు శిక్ష, 2లక్షల 40వేల జరిమానా విధించడాన్ని స్వాగతించారు. 28 ఏళ్ల క్రితం జరిగిన ఈ ఘటనను ఖండిస్తూ ప్రముఖ పౌరహక్కుల ఉద్యమనేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీనియర్ న్యాయవాది బొజ్జా తారకం ఈ కేసుకు సంబంధించి పూర్తిగా అధ్యయనం చేసి అప్పట్లో ఎంఎల్‌ఏగా ఉన్న తోట త్రిమూర్తులుకు ఆరు నెలలు బెయిల్ రానివ్వకుండా కేసులు నడిపించారని గుర్తు చేశారు. దళిత డ్రైవర్ వీధి సుబ్రమణ్యాన్ని అతి దారుణంగా చంపి డోర్ డెలివరీ చేసిన ఎంఎల్‌సి అనంత బాబుకు యావజ్జీవ కారాగార శిక్ష పడక తప్పదన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

ఎపిక్ కార్డులను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు :

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, అలా కాదని తప్పుడు విధానాలు అవలంబిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ మంగళవారం ఒక తెలిపారు. జిల్లా నందు 6.1.2023 నుండి 30.3.2024 వరకు మొత్తం 337130 ఎపిక్ కార్డులను జనరేట్ చేయడం జరిగిందని, అందులో 314710 ఎపిక్ కార్డులను ప్రింట్ చేసి జిల్లా కలెక్టర్ వారికి కార్యాలయంకు పంపడం జరిగినదని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పోస్టల్ కార్యాలయంకు పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా బుక్ చేసి పంపడం జరిగిందని, పోస్టల్ శాఖ ద్వారా 265823 ఎపిక్ కార్డులను ఓటర్లకు నేరుగా పంపడం జరిగిందని తెలిపారు. పోస్టల్ శాఖ ద్వారా బుక్ చేసిన వాటిలో 12875 ఎపిక్ కార్డులు పోస్ట్ వారి ద్వారా రిటర్న్ రావడం జరిగిందని, సదరు రిటర్న్ అయిన ఓటర్ కార్డులను ఈసీఐ నిబంధనల మేరకు బిఎల్ఓ ల ద్వారా 10439 ఓటర్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. నేటికీ బిఎల్ఓ వద్ద పంపిణీ కొరకు 2436 ఓటర్ కార్డులు సిద్ధంగా ఉన్నాయని, అలాగే పోస్టల్ డిపార్ట్మెంట్ వద్ద పంపిణీ కొరకు 60,868 ఓటర్ కార్డులు సిద్ధంగా ఉన్నాయని, ఈ ఎపిక్ కార్డులు నేరుగా పోస్ట్ ద్వారా ఓటర్ కు పంపడం జరుగుతుందని, ఇతర వ్యక్తులకు ఎటువంటి పరిస్థితులలోనూ ఎపిక్ కార్డులను జారీ చేయుట, పంపిణీ కొరకు అందజేయడం జరగదని ఇందులో ఎలాంటి అపోహలు అవసరం లేదని, నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై తప్పక చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

వైసిపితోనే అన్నివిధాల అభివృద్ధి



ప్రజాశక్తి - రామకుప్పం: వైసిపి ప్రభుత్వంతోనే బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి సాధ్యమని మండల కన్వీనర్ బాబురెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జడ్పిటిసి నితిన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అన్నిటిని వందశాతం అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్సీ భరత్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామ గ్రామాన మౌలిక సదుపాయాలతో పాటు సంక్షేమ పథకాలు విరివిగా అమలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి కుటుంబానికి లక్ష నుంచి ఐదు లక్షల రూపాయల వరకు లబ్ధి పొందారని గుర్తు చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థి భరత్, పార్లమెంట్ అభ్యర్థి రెడ్డప్పను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మురళి, అప్పి, కేశవరెడ్డి, సిద్ధప్ప, నారాయణస్వామి, అబ్దుల్, యశ్వంత్ రెడ్డి, జబీబుల్లా, పెనువేల సింహ పాల్గొన్నారు.

చప్పిడిపల్లిలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి: చప్పిడిపల్లి సర్పంచ్ విజయ ప్రకాష్ ఆధ్వర్యంలో వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగసాల కష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి దయానంద గౌడ్, జడ్పిటిసి కేశవులు మంగళవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకాంబరం, నేతాజీ, లోకేష్ మాజీ మంత్రి సమక్షంలో టిడిపిలోకి చేరిన విషయం విధితమే. అయితే మంగళవారం మళ్లీ వారే వైసిపి నాయకుల ప్రచారంలో భాగంగా వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కష్ణమూర్తి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. సర్పంచ్ విజయ ప్రకాష్, జడ్పిటిసి కేశవులు, వైస్ఎంపీపీ రూపా జై కుమార్, ఎంపీటీసీ సుజాత మోహన్, వైసిపి మండల యువనాయకులు శైలేష్ చక్రవర్తి, రెడ్డి వీనస్ పాల్గొన్నారు.

వైసిపి రాక్షస, రౌడీ పాలన నుంచి

చంద్రగిరిని కాపాడుకుందాం: పులివర్తి నాని

ప్రజాశక్తి- రామచంద్రాపురం (చంద్రగిరి): వైసిపి రాక్షస, రౌడీ అవినీతి పాలన నుంచి చంద్రగిరిని కాపాడుకుందాం అని చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. చంద్రగిరిలో గంజాయి, రౌడీయిజం, దౌర్జన్యాలపై తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గళమెత్తారు. మంగళవారం పులివర్తి నాని ఆధ్వర్యంలో టవర్ క్లాక్ నుంచి నూర్ జంక్షన్ వరకు కూటమి నాయకులు, కార్యకర్తలు భారీస్థాయిలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. నాని మాట్లాడుతూ ముందెన్నడూ లేనివిధంగా డ్రగ్స్ మాఫియాతో యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రాణాంతమైన డ్రగ్స్ గంజాయి, బంగాకు, సారా వంటి మత్తుకు యువకులు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తుకు బానిసైన యువత, విద్యార్థులు బాలికల కళాశాల, ఉన్నత పాఠశాలల వద్ద బైకులపై చక్కర్లు కొడుతూ విద్యార్థులను ఈవ్టీజింగ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని రౌడీరాజ్యం నుంచి కాపాడాలని, శాంతిభద్రతలు పరిరక్షించాలని పులివర్తి నాని కోరారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం టిడిపి అధ్యక్షుడు సిఆర్ రాజన్, కూటమి నాయకులు దేవర మనోహర్, ఎం.పురుషోత్తం నాయుడు, ఎస్. గౌస్బాషా, వి.సుబ్రహ్మణ్యం నాయుడు, ముడిపల్లి సురేష్రెడ్డి, ఏవి.రమణ, హేమాంబరాధర్ నాయుడు, వి.రమేష్ రెడ్డి, నంగా బాబురెడ్డి పాల్గొన్నారు.

చంద్రగిరిలో శాంతియుత ర్యాలీలో ప్రసంగిస్తున్న పులివర్తి నాని

గాజులమండ్యంలో వైసిపిలోకి వలసలు

వైసిపిలోకి ఆహ్వానిస్తున్న బియ్యపు శ్రీవాణి రెడ్డి

ప్రజాశక్తి- రేణిగుంట: మండలంలోని గాజులమండ్యంకి చెందిన యువత సుమారు 30 మంది సర్పంచ్ గంగారి రమేష్ ఆధ్వర్యంలో బియ్యపు శ్రీవాణి రెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. మంగళవారం మండలంలోని గాజులమండ్యం గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో బియ్యపు శ్రీవాణి రెడ్డి పాల్గొన్నారు. వైసిపిలో చేరిన యువత కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని మరోసారి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కలపాటి హరిప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి సంధ్యారాణి, వైసిపి సీనియర్ నాయకులు జువ్వల దయాకర్రెడ్డి, ఎంపీటీసీలు జువ్వల ధనంజయరెడ్డి, వెంకటరమణారెడ్డి, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు పన్నీరుకాల్వ శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేష్, తూకివాకం ఎంపిటిసి ఆనందరావు పాల్గొన్నారు.

హోరాహోరీగా ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: ఎన్నికల సమయం గడువు సమీపిస్తున్న కొద్ది రాజకీయ పార్టీలు తమ ప్రచారాలను హోరాహోరీగా నిర్వహిస్తున్నారు చౌడేపల్లి మండలంలో వైసిపి, టీడీపీ, బిసివై పార్టీలకు చెందిన అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు మద్దతుదారులు మంగళవారం మండల వ్యాప్తంగా ప్రచారాలు చేపట్టారు. పుంగనూరు వైసిపి అభ్యర్థి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి గెలుపు కోసం మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, బోయకొండ గంగమ్మ ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు పవన్ రాయల్, వైసిపి జిల్లా సేవాదళ్ కార్యదర్శి హరీష్ రాయల్, హెచ్డిఎస్ చైర్మన్ కళ్యాణ్ భరత్, మేజర్ పంచాయతీ సర్పంచ్ శ్రీరామ్ ఎంపీటీసీ సభ్యురాలు రూపారేఖ ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు పట్టణంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయగా రాజంపేట చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గాల వైసిపి యువజన అధ్యక్షులు మిద్దింటి కిషోర్బాబు, సర్పంచ్ భాగ్యలత, హరిబాబు గడ్డంవారిపల్లి పంచాయతీలో వైసీపీ ప్రచారం చేశారు.

అదేవిధంగా చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్రెడ్డి (చిట్టి) సీనియర్ నాయకుడు మండల మాజీ అధ్యక్షులు మాదిరాజు వెంకటరమణ రాజు ఆయన సతీమణి మాదిరాజు చంద్రవదన రాజు, మాదిరాజు ప్రదీప్ రాజు కోడలు విజయలక్ష్మి, చల్లా బాబు సోదరి వీణ జిల్లా బీసీసెల్ నాయకుడు ఆవుల రామచంద్రయ్య, జనసేన ఉపాధ్యక్షులు పూల చంద్రమౌళి, హరి కుమార్ రెడ్డి, లోకేష్ రెడ్డి, ప్రసాద్, ప్రభాకర్ ఆధ్వర్యంలో రాజంపేట ఎంపీ పుంగనూరు ఎమ్మెల్యే ఎన్డీఏ అభ్యర్థులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, చల్లా రామచంద్రారెడ్డిలను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు. అలాగే భారత చైతన్య యువజన పార్టీ పుంగనూరు అభ్యర్థి బోడె రామచంద్ర యాదవ్ను గెలిపించాలని కోరుతూ హరిబాబు, ధనుంజయులు, నాయకులు కార్యకర్తలతో మండలంలో ప్రచారం నిర్వహించారు. రాజకీయ నాయకుల హోరాహోరీ ప్రచారంతో చౌడేపల్లి మండలంలో వాతావరణం వేడెక్కింది.

మంత్రి రోజా సమక్షంలో వైసిపిలో చేరిక



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: నింద్ర మండలం నింద్ర పంచాయతీకి చెందిన బాబురెడ్డి ఆధ్వర్యంలో కొప్పేడు, చవరంబాకం, ఇరుగువాయి గ్రామాలకు చెందిన 45 మంది డప్పు కళాకారుల కుటుంబాలు మంగళవారం రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. టీడీపీకి చెందిన అపరంజి, రామన్, కప్పయ్య, అన్నమలై, రవి, దొరస్వామి, అరుణ్, వేలు, వసంతరాజు, ఎలుమలై, తంగదొరై, రాజేంద్రన్, విజయన్, రాజీవ్ గాంధీ, యుగంధర్, ఎలుమలై, రవీంద్రన్, శివలింగం, ఆర్.ఎలుమలై, రామయ్య, ఆర్.జయచంద్రన్, జి.కుప్పయ్య, పెరుమాళ్, వికె.రామస్వామి, మనీ, మురగయ్య, వి సుబ్రమణి, ఎలుమలై, అమాస్టై, బి సుబ్రమణ్యం, వేలాయుధం, వేలు, వజ్రం, మోహన్, సి సుబ్రహ్మణ్యం, గజేంద్రలను మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

వైసిపి ఎంపిటిసి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: నారాయణవనం మండలం బొప్పరాజుపాలెం వైసిపి ఎంపిటిసి ధనలక్ష్మి సత్యవేడు సిట్టింగ్ ఎమ్మెల్యే, టిడిపి కూటమి అభ్యర్థి కోనేటి ఆదిమూలం సమక్షంలో మంగళవారం టిడిపిలో చేరారు. ఆమెతో పాటు అనుచరులను టిడిపిలోకి తీసుకురావడంతో వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో టిడిపి విజయానికి సమిష్టిగా కృషి చేయాలని వారు కోరారు. నారాయణవనం హరి ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎన్ భాస్కర్, మాజీ ఎంపీపీ పి గోవింద్ స్వామి, రమేష్ బాలరాజు, బొప్పరాజుపాలెం పంచాయతీ సర్పంచ్ రమేష్ బాబు, మాజీ సర్పంచ్, వెంకటేష్, నాయకులు కెఎస్ రవి ఊరప్ప బి ఎం నరేష్, ఆనందయ్య, మధు, గాండ్ల గోవింద శెట్టి, దొరవేలు రెడ్డి, మాణిక్యం రెడ్డి పాల్గొన్నారు.

థామస్ కోలుకోవాలని ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: గంగాధరనెల్లూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ రోడ్డు ప్రమాదానికి గురైన విషయం విధితమే. దీంతో మంగళవారం శ్రీ అల్లియెల్లమ్మ ఆలయంలో మండల టిడిపి అధ్యక్షులు స్వామిదాస్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలకు ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావు, మాజీ మంత్రి అమరనాథరెడ్డి హాజరయ్యారు. అంతకు ముందు నాయకులు 101 కొబ్బరికాయలు కొట్టి థామస్ త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. పార్లమెంటు ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరం, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు వెంకటేష్, నాయకులు జ్యోతి యాదవ్, అశోక్ నాయుడు, నెల్లేపల్లి పుష్ప రాజ్, శాంతకుమార్, ఉలగనాథన్, సగి, గోపి, ప్రకాష్, అరుల్, షణ్ముగం పాల్గొన్నారు.

ఆదిమూలాన్ని గెలిపించండి

ప్రజాశక్తి - పిచ్చాటూరు: సత్యవేడు ఉమ్మడి అభ్యర్థి కోనేటి ఆదిమూలాన్ని భారీ మెజార్టీతో గెలిపించి చంద్రబాబు నాయుడుకి కానుకగా ఇవ్వాలని అమర్నాథ్ రెడ్డి సత్యవేడు నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులకు ఆదేశాలు ఇచ్చారు. మంగళవారం పలమనేరులో అమర్నాథ్ రెడ్డిని కలిసినా పార్టీ శ్రేణులకు ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే ఆదిమూలం లాంటి వ్యక్తిని అసెంబ్లీకి పంపిస్తే సత్యవేడు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే ఆదిమూలం లాంటి వ్యక్తిని ఎన్నుకోవడం ప్రజల బాధ్యత అన్నారు. పార్టీ సూచనల మేరకు ఆదిమూలాని భారీ మెజార్టీతో గెలిపించి తీసుకొస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ ఇలంగోవన్ రెడ్డి, జయచంద్ర నాయుడు, పద్మ రాజు, తదితరులు పాల్గొన్నారు.

మోహిత్ రెడ్డిని ఆదరించండి: చెవిరెడ్డి లక్ష్మి

ప్రజాశక్తి- రామచంద్రపురం (చంద్రగిరి): చంద్రగిరి నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశాం... కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామీణ ప్రాంతాల రూపు రేఖలు మార్చి దేశానికి ఆదర్శంగా నిలబెట్టడం జరిగింది... ఈ ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరిస్తే మరింత అభివృద్ధి చేసి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెవిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. చంద్రగిరిలోని భారతి నగర్, ప్రశాంతినగర్, నాయి బ్రాహ్మణ కాలనీలలో తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గెలుపు కోసం తల్లి చెవిరెడ్డి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పిటీసీ యుగంధర్ రెడ్డి, సర్పంచ్ రూపరామ్మూర్తి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

పరమేష్ కుమార్

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: పెళ్లకూరు మండలం లోని పెన్నేపల్లిలో యంఎస్ అగర్వాల్ ఐరన్ కంపెనీలో కూలి పని చేస్తున్న బీహార్‌కు చెందిన పరమేష్ కుమార్ మూడు రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గురయ్యాడు. ఈ మేరకు అతని తమ్ముడు వికాస్ కుమార్ తన అన్న అగ్ని ప్రమాదానికి గురైనట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ప్రమాదానికి గురైన పరమేష్ కుమార్‌ను స్థానిక కంపెనీ యాజమాన్యం చికిత్స నిమిత్తం తిరుపతి రుయా హాస్పిటల్ కి తరలించింది. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తుది శ్వాస విడిచాడు. స్థానిక ఎస్ఐ కే శ్రీకాంత్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఐరన్ కంపెనీ యాజమాన్యంపై చర్య తీసుకోవాలి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: పెళ్లకూరు మండలం పెన్నేపల్లిలో ఎమ్మెస్ అగర్వాల్ ఐరన్ కంపెనీలో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన పరమేష్ కుమార్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని, మృతికి కారణమైన ఆ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, మృతుని కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, బాధ్యులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ అగర్వాల్ ఐరన్ పరిశ్రమలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని దీనిపై లేబర్ డిపార్ట్మెంట్ కానీ, పరిశ్రమల శాఖ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని సహకరించిన ఇతర శాఖల అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే పరిశ్రమ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

తిరుచానూరు రైల్వే స్టేషన్ నుంచి బస్ సర్వీసులు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: కొత్తగా ఏర్పాటు చేసిన తిరుచానూరు రైల్వే స్టేషన్ నుండి ఏపీఎస్ఆర్టీసీ బస్సులు తిరుమల, తిరుపతి మార్గాలలో రైలు ప్రయాణికుల అవసరార్థం రైల్వే అధికారులు, ఆర్టీసీ అధికారుల సమన్వయంతో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా రవాణా అధికారి టి చంగల్ రెడ్డి మాట్లాడుతూ తిరుచానూరు రైల్వే స్టేషన్ నుండి బస్సులను ఆయా రైళ్లకు నిర్దేశించిన సమయాలలో అందుబాటులో ఉంచామన్నారు. ట్రైన్ల ద్వారా రాకపోకలు జరిపే ప్రయాణికులు ఏపీఎస్ఆర్టీసీ ద్వారా సేవలను సద్వినియోగం చేసుకుని సహకరించాలని కోరారు. అనంతరం తిరుపతి మేనేజర్లు, సిబ్బంది రైల్వే అధికారులతో కలిసి తిరుచానూరు రైల్వే స్టేషన్‌ను సందర్శించి, బస్ సర్వీసులు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు రైల్వే అధికారులు పాల్గొన్నారు.

పంటలపై ఏనుగుల దాడి

ప్రజాశక్తి - సదుం : జోగివారిపల్లి పరిధిలోని నాయుని వారిపల్లి గ్రామానికి చెందిన విశ్వనాథ, మరికొంత మంది రైతుల పంటపొలాల్లో సోమవారం రాత్రి ఏనుగులు గుంపు పంట పొలాల పై పడి టమోటా, కొబ్బరి, పైపు లైన్లు ను తొక్కి నష్టం చేసినట్లు రైతులు మంగళవారం వాపోయారు. తమకు రక్షణ కల్పించాలని వారు కోరారు.

భూమన

కుటుంబాన్ని నమ్మొద్దు: కృష్ణవేణి యాదవ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబాన్ని విశ్వసించకూడదని భారత చైతన్య యువజన పార్టీ తిరుపతి అసెంబ్లీ అభ్యర్థి ఏ. కృష్ణవేణి యాదవ్ అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తిరుపతిలో ఎన్నడూ లేని విధంగా భూకబ్జాలు, గంజాయి వినియోగంతో యువత పెడదారిన పడిందని, మాస్టర్ ప్లాన్ రోడ్ల పేరుతో కోట్ల రూపాయలు వెనకేసుకున్నారని భూమన కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ రెడ్డిపై విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో ఓంకార్, బీసీవై పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: తనను మరో సారి గెలిపించాలని కోరుతూ మంత్రి ఆర్కేరోజా పుత్తూరు మున్సిపాలిటీ రెండవ వార్డు పరిధిలో కె.ఎం.అగ్రహారం తిమ్మాపురం, అగ్రహారం, ఒంటిమిట్ట, ఎస్సి ఎస్టీ కాలనీలలోని మంగళవారం ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లిన మంత్రి ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ వివరాలను ప్రజలకు వివరించారు. తమ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరంగా ప్రజలకు వివరించారు. ప్రతిపక్ష పార్టీలు తాము చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకే పాలకపక్షంపై ఆరోపణలను చేస్తూ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందన్నారు.

గుర్తు తెలియని యువతి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి) : చంద్రగిరి మండలంలోని తిరుపతి –పీలేరు రహదారిలోని కెఎంఎం కళాశాల వెనుక రైల్వే ట్రాక్ సమీపంలో యువతి మృతి చెందిన సంఘటన కెఎంఎం కాలేజ్ వెనుక రైల్వే ట్రాక్ సమీపంలోని ముళ్ల పొదల్లో మంగళవారం చోటు చేసుకుంది. ఆ కళాశాల సిబ్బంది మృతదేహాన్ని చూసి గ్రామస్తులకు తెలపడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి రెండు లేదా మూడు రోజుల క్రితం ఈ సంఘటన జరిగిందని నిర్ధారించారు. యువతి రెండు మూడు రోజులు కావడంతో కుళ్లి వాసన దుర్భరంగా మారింది. మృతికి గల కారణాలు తెలియాల్సి వుంది. మృతురాలి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో గుర్తు తెలియని యువతిగా పోలీసులు అనుమానించి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రుయా ఆసుపత్రికి తరలించారు. అనునిత్యం కళాశాల విద్యార్థులు, పశువుల కాపర్లు సదరు ప్రాంతంలో తిరుగాడుతున్నప్పటికీ ఈ మహిళ ఎవరు? ఎందుకు చనిపోయింది? ఎలా చనిపోయింది? ఎక్కడైనా చంపి మృతదేహాన్ని ఇక్కడ పడేశారా?' అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

ఆగిఉన్న కాలేజీ బస్సును ఢీ కొన్న ఆర్టీసీ బస్సు

ప్రయాణికులకు స్వల్ప గాయాలు

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): ఆగివున్న ప్రైవేటు బస్సును ఆర్‌టిసి బస్సు ఢీకొన్ని సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. చంద్రగిరి కొత్తపేట బస్ స్టాండ్, హోసూరు కాంప్లెక్స్ సమీపంలో ఆగి ఉన్న కళాశాల బస్సును ఆర్‌టిసి బస్సు వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు ప్రయాణి కులకు గాయాలయ్యాయి. మంగళవా రం ఉదయం తిరుపతి నుండి ప్రయాణికులతో పుంగనూరుకు వెళుతున్న ఆర్టీసీ బస్సు కొత్తపేట బస్టాండు హోసూర్ కాంప్లెక్స్ సమీపంలో నిలిచి వున్న కళాశాల బస్సును వెనక వైపు నుండి ఢీకొంది. ఈ ప్రమాదంలో కాలూరుకు చెందిన కండక్టర్ మోహన్ బాబు (35) నారావారిపల్లెకి చెందిన మహాలక్ష్మి పెద్ద ఉప్పరపల్లి కి చెందిన చంద్రమ్మ, తిరుపతికి చెందిన షభానకు స్వల్ప గాయలు అయ్యాయి. పోలీసులు ఘటనా స్థలం చేరుకొని క్షతగాత్రులను చంద్రగిరి ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం 108 ద్వారా తిరుపతి రుయా ఆసుపత్రికి తరలిం చారు. పోలీసులు కేసు దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామయ్య తెలిపారు.

ఘనంగా మహమ్మద్ రఫీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : టిడిపి ముస్లిం మైనార్టీ అధ్యక్షులు డి మహమ్మద్ రఫీ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి టిడిపి నాయకులు నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పుత్తూరు పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్, మాజీ కౌన్సిలర్ వై ప్రసాద్ నాయుడు, యూనిట్ ఇన్‌ఛార్జ్ బాబు నాయుడు, మాజీ వైస్ ఛైర్మన్ ఆనంగి ఆనంద్, 10వ వార్డు ఇన్‌ఛార్జి డీజే ధనపాల్, చీరాల మోహన, యం ఈశ్వర్ యాదవ్, ఎం చెంచయ్య, ఉమా శంకర్ రెడ్డి, భరత్ యాదవ్, బాలాజీ యాదవ్,రాజేంద్ర, హమీద్ బాషా,కరీం బాషా, సాయి పాల్గొన్నారు.

మహమ్మద్ రఫీ జన్మదిన సంబరాలు చేసుకున్న టిడిపి నాయకులు

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: మున్సిపల్ పరిధి ఏకాంబరకుప్పం ఏటీఎం ఎదురుగా గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుని వివరాలు సేకరించగా అతను స్థానికుడు కాదని ఉదయం నుంచి అక్కడ కూర్చున్న వ్యక్తి ఆకస్మికంగా మృతిచెంది ఉన్నాడని స్థానికులు తెలిపారు. అనారోగ్య కారణంగా మృతి చెందివుండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. సీఐ సురేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థుల జీవితాల్లో ఇంటర్మీడియట్ ప్రధాన మలుపు

ప్రజాశక్తి-కార్వేటినగరం:

విద్యార్థుల జీవితాల్లో ఇంటర్మీడియట్ ప్రధాన మలుపులాంటిదని, అధిగమించిన వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆర్‌కేఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ స్వరూప అన్నారు. మంగళవారం ఇంటర్మీయట్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత సాధించిన వారు ఉన్నత చదవులకు అర్హులై ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు, విద్య పట్ల పట్టుదల ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన పి.అభిషా, పి.లికిత, మొదటి సంవత్సరంలో టాపర్లుగా నిలిచిన ఆర్.పీ. నరసింహరాజు, ఆర్, వైష్ణవి, జీ.శృతిలను ప్రిన్సిపాల్ అభినందిస్తూ బహుమతులను అందించారు. అదే విధంగా ఉత్తమ మార్కులు సాధించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఆధ్యాపకులు రామకృష్ణ, డాక్టర్ కే.కమలాకరెడ్డి, యమ్.లక్ష్మి, కే.ఎల్.నరసింహారావులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే వందశాతం ఫలితాలు సాధించిన హిందీ అధ్యాపకులు సీ.విజయ, రమేష్, షార్టుహ్యాండ్ అధ్యాపకులు డాక్టర్ యాదవతిని అభినందించారు. 24 నుంచి జరగబోయే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో అందరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించే విధంగా ఆయా పాఠ్యాంశాలపై తరఫీధు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రాజేష్ రమణకుమారి పలువురు పాల్గొన్నారు.

పులివర్తి సుధారెడ్డి ప్రచారం

ప్రజాశక్తి -రామచంద్రాపురం(తిరుపతి రూరల్): చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం పులివర్తి నానికి ఓ సారి అవకాశం ఇవ్వాలని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) సతీమణి పులివర్తి సుధారెడ్డి అభ్యర్థించారు. మంగళవారం తిరుపతి రూరల్ మండలం, పేరూరు పంచాయితీలో మహిళలతో కలిసి మహిళా శక్తికి అండగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివర్తి సుధారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు ఆమెకు స్వాగతం పలికారు. స్థానిక మహిళలు పలు సమస్యల్ని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చెవిరెడ్డి పాలనలో చంద్రగిరి అభివృద్ధి 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని అన్నారు. సహజ సంపదను కొల్లగొట్టి, మఠం భూములు మాయం చేసి ఓటమి భయంతో ఒంగోలుకు మకాం మార్చారన్నారు. ఈ ఎన్నికల్లో నానిని గెలిపించాలని కోరారు.

వడదెబ్బతో ఆటో డ్రైవర్ మృతి

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్:

వడదెబ్బకు ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన చౌడేపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు..స్థానిక మేదరదుడిలో నూరుల్లా (30) ఆటో నడుపుకుంటూ జీవనం గడుపుతున్నాడు .ఎండ తీవ్రత అధికం కావడంతో కుప్పకూలాడు. గుర్తించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు అతన్ని మదనపల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ అతని పరిస్థితి క్షీణించడంతో వారు తిరుపతికి తీసుకెళ్లాలని సూచించారు. దీంతో తిరుపతికి వెళుతుండగా మార్గ మధ్యంలో మరణించాడు. మృతుని తండ్రి షఫీ రెండు నెలల క్రితం అనారోగ్యంతో మరణించాడు. మృతుడు నూరుల్లాకు భార్య, రెండేళ్ల చిన్నారి వుంది. కుటుంబ పోషకులు ఇద్దరు రెండు నెలల్లో మృతి చెందడంతో ఆ కుటుంబం జీవనం కోల్పోయి వీధిన పడింది. వారిని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, ANANTHAPURAMU

H.M.O.P. No: 314/2022

Between:
S.Chandrasekhar ...Petitioner
And
S.Usharani ...Respondent

ప్రతివాదికి నోటీసు

To,
S.Usharani W/o Chandrasekhar, aged 32 years, D/o Munirathnam Residing at Door No:7/255, Krishnaveni Yaduv Colony, Mangalam Thirupathi.

పై దావాలో మీరు ప్రతివాదిగా ఉన్నారు. ఈ కేసులో వాది మీ నుండి విడాకులు కోరుతూ పై కోర్టు నందు దావా వేసియున్నారు. కోర్టు వారు దావా 314/2022 ను మీ హాజరు నిమిత్తము వాయిదా వేసియున్నారు. కావున మీరు 24/04/2024 వ తేదిన ఖుద్దున కానీ లేక వకీలు ద్వారా కాని పై కోర్టు నందు హాజరు అయి ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలియజేయవలయును. అట్లు మీరు పై తేదిన కోర్టుకు హాజరు కాని యెడల కోర్టు వారు పై కేసును మీ పరోక్షము నందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

సి.ఇటికెనల్లప్ప,
కె.మల్లేసు
న్యాయవాదులు, అనంతపురం.
సెల్:9440169219

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: PALAMANER

O.S.No. 23 of 2024

Between:
S. Karthikeyan ...Plaintiff
And
H.B.Rajendra and another ...Defendants

NOTICE TO THE DEFENDANTS NO. 1 AND 2.

To,
1.H.B.Rajendra, aged about 80 years, S/o.Late.H.Basaiah, Hindu, Business, residing at D.No.23-154, Ayyakannu Street, New Pet, Palamaner Town, Post and Mandal, Chittoor District, A.P.
2. H.R.Nagaraja, aged about 50 years, S/o.H.B.Rajendra, Hindu, Business, residing at D.No.23-154, Ayyakannu Street, New Pet. Palamaner Town, Post and Mandal, Chittoor District, A.P

Whereas the plaintiff has instituted a suit against you for grant of injunction orders of the suit properties. You are hereby summoned to appear before the above said Hon'ble Court in person or by a pleader duly instructed and able to answer all material questions and the suit is posted to 25.04.2024 for your appearance. Take notice that, in default of your appearance on the afore said day the suit will be heard and determined and decided in your absence.
By order of the Hon'ble Civil Judge Court (Senior Division) Palamaner

Sri.K. Lakshmipathy,
Advocate, Palamaner
Advocate for plaintiff

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE:: PALAMANER

I.A.No. 196 of 2023 in O.S.No.23 of 2023

Between:
S. Karthikeyan ...Petitioner/Plaintiff
And
H.B.Rajendra and another
...Respondents/Defendants

NOTICE TO THE RESPONDENTS/ DEFENDANTS NO. 1 AND 2

To,
1.H.B.Rajendra, aged about 80 years, S/o.Late.H.Basaiah, Hindu, Business, residing at D.No.23-154, Ayyakannu Street, New Pet, Palamaner Town. Post and Mandal, Chittoor District, A.P.
2. H.R.Nagaraja, aged about 50 years, S/o.H.B.Rajendra, Hindu, Business, residing at D.No.23-154, Ayyakannu Street, New Pet, Palamaner Town, Post and Mandal, Chittoor District, A.P

Whereas the petitioner/plaintiff has instituted a petition/suit against you for grant of injunction orders of the petition/suit properties. You are hereby summoned to appear before the above said Hon'ble Civil Judge Court (Senior Division) Palamaner in person or by a pleader duly instructed and able to answer all material questions and the suit is posted to 25.04.2024 for your appearance. Take notice that, in default of your appearance on the afore said day the petition/suit will be heard and determined and decided in your absence.
By order of the Hon'ble Senior Civil Judge Court, Palamaner

Sri.K.Lakshmipathy,
Advocate, Palamaner
Advocates for plaintiff

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
బుధవారం 17 ఏప్రిల్ 2024

టిటిడి చైర్మన్‌గా

కరుణాకర్ రెడ్డిని తొలగించాల్సిందే : ఆరణి

ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ టిటిడి ఉద్యోగులను కరుణాకర్ రెడ్డి చైర్మన్ పదవిని అడ్డంపెట్టుకుని ప్రలోభపరిచాడే తప్ప ప్రేమను కురిపించలేదని ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మార్కెట్ రేటు కన్నా ఎక్కువ డబ్బులు టిటిడి ఉద్యోగుల నుంచి కట్టించుకుని ఎక్కడో దూరాన స్థలం ఇచ్చింది కేవలం కరుణాకర్ రెడ్డి, ఆయన మనుషులు వేసిన రియల్ ఎస్టేట్ వెంచర్ల ధరలు పెంపుకే తప్ప మరొకటి కాదని ఆయన ఆరోపించారు. కరుణాకర్ రెడ్డి కేవలం రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా టిటిడి ఉద్యోగల స్థలాలు కేటాయింపుల్లో వ్యవహరించాడే తప్ప వారి పట్ల నిజమైన ప్రేమతో కాదని ఆయన అన్నారు. తిరుపతి నియోజకవర్గంలోని ఒకటి, యాభైవ డివిజన్లలో మంగళవారం ఉదయం తెలుగుదేశం...బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి క్లస్టర్ ఇన్చార్జి బిజీ కష్ణ యాదవ్ నేతత్వంలో ఇంటింటి ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ టిటిడి ఎంప్లాయిస్ పట్ల కరుణాకర్ రెడ్డిది కపట ప్రేమని అన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల వల్ల బాధితులుగా మారిన వారికి న్యాయం చేస్తామని హామీ ఇస్తే కరుణాకర్ రెడ్డి ఈ హామీని వక్రీకరించి అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడని ఆయన విమర్శించారు. కరుణాకర్ రెడ్డి తన కుటుంబానికి పదవులు ఇప్పించుకున్నది నిజమో కాదో స్పష్టంగా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నర్సింహ యాదవ్, జేబీ శ్రీనివాస్, ఊక విజయ్ కుమార్, దంపూరి భాస్కర్ యాదవ్, చిన్నబాబు, జనసేన నేతలు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, రాజారెడ్డి, ఆకేపాటి సుభాషిని, బిజెపి ఎంపి అభ్యర్థి వరప్రసాద్ పాల్గొన్నారు.

ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా..

- టిడిపి కూటమి అభ్యర్థి పాశం సునీల్ కుమార్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ప్రైవేటు విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గూడూరు అసెంబ్లీ నియోజక వర్గ టిడిపి కూటమి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని కాస్మోపాలిటిన్ క్లబ్‌లో సునీల్ కుమార్ ప్రైవేట్ విద్యా సంస్థల ఉపాధ్యాయులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రైవేట్ విద్యా సంస్థల యూనియన్లు, నాయకులు, వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సునీల్ కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులు ఉద్యోగులని, తనకు ఉద్యోగుల సమస్యలు బాగా తెలుసునని పేర్కొన్నారు. ప్రధానంగా ప్రైవేటు విద్యా సంస్థల ఉద్యోగుల సమస్యలపై తనకు అవగాహన ఉందని తాము అధికారంలోకొచ్చిన వెంటనే ప్రైవేటు విద్యా సంస్థల ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించాలని ఆయన ప్రైవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులను కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న సునీల్ కుమార్

'హుందా రాజకీయాలు నేర్చుకో సుధీరన్నా'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: బొజ్జల గోపాలకష్ణారెడ్డి, బొజ్జల హరినాధ రెడ్డిలా హుందా రాజకీయాలు చేయడం నేర్చుకోవాలని యువత విభాగం నాయకులు సామాను శ్రీధర్ రెడ్డి ఎద్దేవా చేశారు. పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఎస్ఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన ముఖ్య అనుచరుడు హరీష్ రెడ్డి మాట్లాడుతూ సామాను శ్రీధర్ రెడ్డి పై బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ విషయాలు, వ్యక్తిగత అంశాలపై అనుచితంగా మాట్లాడడం సంస్కారం కాదని అన్నారు. వారి నాన్న బొజ్జల గోపాల కష్ణారెడ్డి, వారి చిన్నాన్న బొజ్జల హరినాథ్ రెడ్డి గత 35 ఏళ్లుగా శ్రీకాళహస్తిలో హుందాతనంగా రాజకీయాలు చేసినట్లు గుర్తు చేశారు. మరి వారి వారసుడిగా రాజకీయాల్లోకి అడుగు పెట్టిన మీరు సామాను శ్రీధర్ రెడ్డి వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకొని, రాజకీయాలకు వాడుకోవడం సహేతుకం కాదని సూచించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి, సామాను శ్రీధర్ రెడ్డికి అన్ని అంశాల్లోనూ తెగదెంపులు జరిగిపోయాయనీ, అయినా బావాబామ్మర్ది ఒకటే అంటూ సుధీరన్న వ్యాఖ్యలు చేయడం మంచిది కాదన్నారు. మరోసారి సామాను శ్రీధర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమనీ, తగిన పర్యావసనాలు చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. శివకుమార్, కోటేశ్వరరావు, నరేంద్ర, వాసు, గణేష్, సోహాన్ పాల్గొన్నారు.

'భవిష్యత్తు బాగుండాలంటే టిడిపి రావాలి'

ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విద్యార్థులు, యువత భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశాన్ని గెలిపించాలని చిత్తూరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ కోరారు. మంగళవారం తెలుగునాడు విద్యార్థి సంఘం నేతృత్వంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేరిత విద్యార్థి సదస్సు విజయదుర్గ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి ప్రభుత్వపాలనలో యువతకు సరైన ఉద్యోగావకాశాలు లేవని, ఉన్న కంపెనీల కూడా రాష్ట్రం నుంచి పారిపోయాయని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు విజన్ 2020తో హైదరబాద్‌ను ఏవిధంగా అభివృద్ధి చేశారో అందరికీ తెలిసిందేనని, మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే విజన్- 2047 స్ఫూర్తితో రాష్ట్రాన్ని దేశంలోనే ఉన్నత స్థాయిలోకి తీసుకువెళ్తారని మొదటి ఓటును సైకిల్ గుర్తుపై వేసి తనను ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద రావుని గెలిపించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏఎస్.మనోహర్, మాజీ మేయర్ కటారి హేమలత, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి హేమాద్రి, వరుణ్, జనసేన నేతలు అరణి కవిత, యశ్వంత్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గోకుల్, అసెంబ్లీ అధ్యక్షుడు ప్రభుతేజ, నగర అధ్యక్షుడు జగన్, నేతలు పధ్వి పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలోకి 30 కుటుంబాలు

చిత్తూరు నగరంలోని 11వ డివిజన్ పరిధిలో చెన్నంగుడిపల్లి, చేరువు ముందరవూరు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి 30 కుటుంబాలు చేరాయి. వీరికి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, డివిజన్ అధ్యక్షుడు నాగరాజు నాయుడు, శ్రీనివాసులు నాయుడు, చందు, కార్పొరేటర్ జయలక్ష్మిల ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ నియంతత్వ పోకడలు నచ్చక తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. టిడిపిలో చేరిన వారు చిట్టిబాబు, గోపి, బంగారు, ఏకాంబరం, రమేష్, నేతాజీ, బుజమ్మ, గుర్రప్ప, సురేంద్ర, సుధాకర్ తదితరులు ఉన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న గురజాల జగన్మోహన్

బీసీల ఓట్లు అడిగే అర్హత జగన్‌కి లేదు

పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

ప్రజాశక్తి- గుడుపల్లి: బీసీల ఓట్లు అడిగే అర్హత జగన్మోహన్ రెడ్డికి లేదని... రాష్ట్రంలో బీసీలకు చేసిన మేలు ఏమీ లేదని, బిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీసీలకు ఎలాంటి రుణాలు మంజూరు చేయలేదని పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ విమర్శించారు. మంగళవారం మండలంలోని 800 మంది బీసీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని, ఈ ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. 19వ తేదీ శుక్రవారం నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నామినేషన్ వేయడానికి వస్తున్నారని కావున ప్రతి ఒక కార్యకర్త, నాయకులు భారీగా పాల్గొని ఈకార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని తెలిపారు. డాక్టర్ సురేష్ బాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి బేటాప్ప నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు టిఎం.బాబు నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ హేమాంబర్ గౌడ్, మూర్తి, డీకే.చంద్ర, అమీర్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో యువతే కీలకం

ఆత్మీయ సమావేశంలో అమరనాథరెడ్డి

ప్రజాశక్తి- గంగవరం: మండలం గండ్రాజుపల్లి సమీపంలో మంగళవారం జరిగిన పెద్దపంజాణి మండల తెలుగు యువత ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధిలో యువత భాగస్వామ్యం, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై యువతకు వివరించారు. జగన్‌ను ఈఎన్నికలలో ఇంటికి సాగనంపినప్పుడే రాష్ట్ర అభివద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కనుక యువత వచ్చేనెల జరగనున్న ఎన్నికలలో కీలకపాత్ర పోషించాలని వారు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలకు యువత నడుం బిగించి పనిచేసి కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటే రానున్న ఐదేళ్లు చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా వైసిపికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పెద్దపంజాణి టిడిపి మండలం అధ్యక్షులు ఆనంద్, ప్రధానకార్యదర్శి చలపతి, తెలుగు యువత అధ్యక్షులు నాగరాజు రెడ్డి, నాయకులు శ్రీరాములు, రామకష్ణ, మురళి, పగడాల ప్రవీణ్, రుద్రమూర్తి, క్రిష్ణరెడ్డి, నగేష్, ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, జనసేన నాయకులు దిలీప్, శివ, బిజెపి నాయకులు ఉమాపతి పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురం: మండలంలోని శెట్టివానత్తం, వేణుగోపాలపురం పంచాయతీల్లో మంగళవారం మాజీమంత్రి అమరనాథరెడ్డి, టిడిపి ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు ఇంటింటికి తెలుగుదేశం ప్రచారంలో పాల్గొన్నారు. టిడిపి మండల అధ్యక్షులు చెంగల్‌రాయ యాదవ్, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి జనార్ధన రాజు, జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు రవి యాదవ్, జిల్లా మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ సందాని, అన్నామలై, ధనగిరి పాల్గొన్నారు.

శెట్టివానతం గ్రామంలో రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో అమరనాథరెడ్డి సమక్షంలో వైసిపి నుండి టిడిపికి 50 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం మండల అధ్యక్షులు జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో మండలంలోని శెట్టివానత్తం, వేణుగోపాలపురం పంచాయతీలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో అమర్నాథరెడ్డి, చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు పాల్గొన్నారు. గంగాధరనెల్లూరు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ తనయుడు రాహుల్, ఎంపీ అభ్యర్థి తనయుడు రాథే పాల్గొని రానున్న ఎన్నికలలో డాక్టర్ థామస్‌ను, దగ్గుమళ్ళ ప్రసాద్ రావుని గెలిపించాలని కోరారు.

వైసిపి పథకాలను చంద్రబాబు కాపీ : మల్లాది విష్ణు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం అధికంగా కనిపిస్తోందని, సిఎం జగన్‌పై విజయవాడ నడిబొడ్డున జరిగిన హత్యాయత్నంలో టిడిపివారు పాలుపంచుకున్నారని తెలుస్తోందని బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్లాది విష్ణు తెలిపారు. తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్లో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజాభిమానాన్ని చూరగొన్నాడని, దాన్ని చూసి ఓర్వలేకనే దాడి చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో నేరచరిత్ర ఉన్న ఏకైక పార్టీ టిడిపి అని అన్నారు. రాష్ట్రంలో బ్రాహ్మణ సంక్షేమం కోసం జగన్ కృషి చేశారన్నారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండింటిని సమపాళ్లలో అందించాడన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని తిరుపతి నుంచి కూటమిలోని టిడిపి, బిజెపి, జనసేన ప్రకటించి మరుగున పడేశారన్నారు. తిరుపతి వైసిపి అభ్యర్థి భూమన అభియన్‌రెడ్డిని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమాస్ అశోక్, వెంకట్ పెరుమాళ్, విజయ్‌కుమార్, హరిప్రసాద్, సరళ పాల్గొన్నారు.

పేదలు అభివృద్ధి చెందాలంటే జగన్ రావాలి

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్

సుగాలిమిట్ట మహిళలతో మాట్లాడుతున్న సునీల్ కుమార్

ప్రజాశక్తి- పూతలపట్టు: పేదలు మరింత అభివృద్ధి చెందాలంటే తిరిగి జగన్ అధికారంలోకి రావాలని పూతలపట్టు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విస్తత ప్రచారం నిర్వహించారు. ఉదయం అమ్మేపల్లె, మండలకేంద్రం వావిల్‌తోట గ్రామాల్లోని ప్రజలతో మమేకమయ్యారు. సునీల్ కుమార్ మాట్లాడుతూ బాబు మోసపూరిత హామీలను నమ్మద్దని.. 2014లో బాబు ఇచ్చిన హామీలను విస్మరించిన విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఆయన వెంట ఆపార్టీ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, జయ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమానికి పెద్దపీట వేసింది జగనే..

డిప్యూటీ సిఎం కళత్తూరు నారాయణ స్వామి

ప్రజాశక్తి- వెదురుకుప్పం: ఆంధ్ర రాష్ట్రం అభివద్ధి చెందిందంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకే అని డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని జీటీ కండ్రిగ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపంలో ఎంపీటీసీ రాధిక పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి అధ్యకతన సమావేశం జరిగింది. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ దేశ చరిత్రలోనే సంక్షేమానికి పెద్దపీట వేసి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివద్ధి వైపు పరుగులు తీయిస్తున్న వ్యక్తి మన అందరి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్ర నేతల అభివద్ధి చెందిందంటే జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాకే... ఇది అందరికీ తెలిసిన సత్యమని ఆయన కొనియాడారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కపా లక్ష్మిని అందరూ ఆశీర్వదించి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు.

'కోట' లో భారీగా వైసీపీ ప్రచారం



ప్రజాశక్తి -కోట: మండలంలోని కొత్తపట్నం, వావిళ్లదొరువు, గోవిందపల్లి పాళెం, గోవిందపాలెం, సిద్దవరం, ఉత్తమనెల్లూరు, కర్లపూడి, ఉచ్చూరువారి పాళెం, అల్లంపాడు, వంజివాక, దైవలాదిబ్బ, దొరువుకట్ట గ్రామాల్లో మంగళవారం గూడూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన వెంట వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర సీఈసీ సభ్యులు కొడవలూరు ధనంజయ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఉన్నారు. శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గూడూరు డివిజన్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళిని గెలిపించడానికి కషి చేయాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళి మాట్లాడుతూ సేవాభావం కలిగిన తనన్ను గెలిపించి గూడూరు ఎమ్మెల్యేగా చేయాలని తెలిపారు. వైసీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఉప్పల ప్రసాద్‌గౌడ్, పాదర్తి రాధాకష్ణారెడ్డి, చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి, సన్నారెడ్డి చెంచు రాఘవరెడ్డి, సిద్ధవరం సర్పంచ్ సుజాత, ఇంగిలాల రామయ్య, యర్రటపల్లి మధుసూదన్‌రెడ్డి, దువ్వూరు రమణా రెడ్డి, దేవారెడ్డి నాగూర్‌రెడ్డి, శ్రీరామ్ గురుస్వామి, ఉలవకాయల ప్రసాద్ పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

తిరుపతి దాహార్తి తీరేనా..

ప్రతి కుటుంబం తాగునీటికి వెచ్చిస్తోంది. ఏటా నీటి పన్నులు వసూలు చేస్తున్నారు తప్ప, సరిపడా నీరివ్వాలన్న ఆలోచనలో మాత్రం పాలకులు లేకపోవడంతో దశాబ్దాలుగా తాగునీటి సమస్య తిరుపతిని వెంటాడుతూనే ఉంది. యాత్రా స్థలమైన తిరుపతిలో తాగునీటి సమస్య తీవ్రత మరింత ఎక్కువగా ఉంది. బస్టాండ్‌ల్లో భక్తులకు బాటిల్ నీళ్లే దిక్కు. ఏటా పోటీపడి చలివేంద్రాలు నిర్వహించే రాజకీయ పార్టీల నేతలు ఎన్నికల బిజీలో ఉండడంతో 'కోడ్' అడ్డు వస్తుందని వాటినీ ఏర్పాటు చేయలేదు. పేరు లేకుండా ఉచితంగా ఇవ్వాలన్న ఆలోచన బూర్జువా రాజకీయ పార్టీలకు లేకపోవడంతో ఎక్కడా తిరుపతి నగరంలో చలివేంద్రాలు కానరాని పరిస్థితి. అద్దెలకు ఉన్నవారు రోజుమార్చి రోజు గంటసేపు ఇచ్చే నీటితోనే సర్దుకుపోతూ, తగువులు పడుతూ ఉండాల్సిందే. ఇక అపార్టుమెంట్లు, వ్యాపార సంస్థలైన ట్యాంకర్లను తోలుకుని సర్దుకుపోతున్నారు. ఇక తిరుపతి కార్పొరేషన్‌లో దాదాపు 80 శాతం ఇళ్లల్లో క్యాన్ నీళ్లపైనే ఆధారపడి తాగునీటిని వాడుకుంటున్నారు.

తిరుమల తిరుపతి నీటి వనరుల వివరాలు

కైలాసగిరి : 53 ఎంఎల్‌డి
కళ్యాణి ఆనకట్ట : 10 నుండి 12 ఎంఎల్‌డి
టీటీడీ ద్వారా కల్యాణి డ్యాం :15 నుంచి 18 ఎంఎల్‌డి
బోర్‌వెల్ నీరు -:1.75 ఎం ఎల్ డి
టిటిడికి నీటి సరఫరా : 5 ఎంఎల్‌డి
481 బోర్‌వెల్స్‌లో 425 పనిచేస్తున్నాయి.

వనరులు పుష్కలంగా ఉన్నాయి : టి.మోహన్, ఎస్ఇ

తిరుపతికి నీటిని అందజేసే వనరులు ఈసారి పుష్కలంగానే ఉన్నాయి. ప్రస్తుతం చెన్నయ్‌కి నీటిని అందిస్తున్నాం. తెలుగుగంగ నీరు తిరుపతికి జూన్ వరకు వస్తుంది. జూన్‌లో వర్షాలు పడితే గంగకు ఇబ్బందులు ఉండవు. ఒకవేళ వర్షాలు కురవకపోతే నెల్లూరు జిల్లా రాపూరు మండలంలో ఉండే కండలేరు రిజర్వాయర్ నుంచి డెడ్‌స్టోరేజి నుంచి నీటిని పంపిణీ చేసుకోడానికి ప్రతిపాదనలు ఉన్నాయి. కార్పొరేషన్ అధికారులో త్వరలో అమృత్ వాటర్ పథకం, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు పనులను ప్రారంభించనున్నారు. ప్రస్తుతానికైతే రెండురోజుల పాటు సరిపడా నీరు ఉంది.

శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో...

శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో రెండు రోజులకు ఒకసారి లేదంటే మూడు రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా చేస్తున్నారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటీ జనాభా సుమారు 60 వేల మంది. కేపీ కెనాల్, ఎస్ఎస్ ట్యాంకుల ద్వారా పట్టణవాసులకు తాగునీటిని మున్సిపాలిటీ సరఫరా చేస్తుంది. ఎస్ఎస్ ట్యాంకు సామర్థ్యం 2200 మిలియన్ లీటర్లు కలిగి ఉంది. 1940 మిలియన్ లీటర్లు నీటిని ప్రస్తుతానికి సరఫరా చేస్తున్నారు. అందులో 42 తాగునీటి బోర్లు పనిచేస్తున్నాయి. వీటి ద్వారానూ నీళ్లను శ్రీకాళహస్తి పట్టణవాసులకు అందిస్తున్నారు. ఇక్కడ కూడా ప్రజలు తాగునీటి కోసం అష్ట కష్టాలు పడుతున్నారు. సుమారు ఐదు నీటి ట్యాంకర్ల ద్వారా మున్సిపాలిటీ తాగునీటిని సరఫరా చేస్తుంది.

వెంకటగిరి మున్సిపాలిటీలో...

వెంకటగిరిలో నీటి సరఫరా ఎపుడు చేస్తారో తెలియని పరిస్థితి... వెంకటగిరి మున్సిపాలిటీ జనాభా 55వేల మంది. వెంకటగిరికి ప్రధానంగా కండలేరు రిజర్వాయర్ ప్రధాన నీటి వనరు. ఎస్ ఎస్ ట్యాంకు ద్వారా రోజుకు 2000మిలియన్ లీటర్లు సరఫరా చేయాల్సి ఉండగా 1355 మిలియన్ లీటర్లు నీటిని సరఫరా చేస్తున్నారు. వెంకటగిరి మున్సిపాలిటీలో 59 బోర్లు ఉండగా అందులో 22 బోర్లే పనిచేస్తున్నాయి. రెండు మూడు రోజులకు ఒకసారి వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో నీళ్లను సరఫరా చేస్తున్నారు. ఎస్ ఎస్ ట్యాంకు సామర్థ్యం 2200 మిలియన్ లీటర్లు కలిగి ఉంది. రోజు తాగునీరు సరఫరా చేస్తున్నామని వెంకటగిరి మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు అంటున్నప్పటికీ రెండు మూడు రోజులకు ఒకసారి మాత్రమే వస్తా ఉందని ప్రజలు అంటున్నారు.

గూడూరు మున్సిపాలిటీలో

గూడూరు మున్సిపాలిటీ జనాభా లక్ష 16 వేల మంది. గూడూరు పట్టణంలో సుమారు 65 వేల మంది నివాసం కలిగి ఉన్నారు. ప్రధాన నీటి వనరు కండలేరు రిజర్వాయర్. రెండు మూడు రోజులకు ఒకసారి తాగునీరు మున్సిపాలిటీ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తుంది. మొత్తం ఆరు ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నారు. రోజుకు 2500 మిలియన్ లీటర్లు సరఫరా చేయాల్సి ఉండగా, 1965 మిలియన్ లీటర్లు వీటిని సరఫరా చేస్తున్నారు. 18 బోర్లకు గాను 15 బోర్లు పనిచేస్తున్నాయని గూడూరు మున్సిపాలిటీ అధికారులు పేర్కొన్నారు. ఇక్కడ కూడా ప్రజలు ట్యాంకర్లకు డబ్బులు ఇచ్చి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. వేసవికి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకపోవడం వల్లే ఇబ్బందులని ప్రజలు వాపోతున్నారు.

సూళ్లూరుపేటలోనూ తప్పని తిప్పలు

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లు శని అన్న చందంగా వనరులన్నీ ఉన్నా తాగునీటి ఎద్దడి ఈ మున్సిపాలిటీలో నెలకొంది. రోజూ ప్రజలు చేతిలో బిందె పట్టుకుని ట్యాంకర్ల కోసం పడిగాపులు కాస్తుంటారు. 25 వార్డుల్లో 58వేల మంది జనాభా ఉన్నారు. పిండిపాలెం వద్ద ఉన్న సమ్మర్ స్టోరేజి నుంచి నీటిని అందిస్తున్నారు. తల్లంపాడు చెరువు నుంచి డైరెక్టు పంపింగ్ ద్వారా కొన్ని ప్రాంతాలకు సరఫరా చేస్తునానరు. ఏటా వేసవిలో సమ్మర్ స్టోరేజి ట్యాంకు అడుగంటుతుంది. గత టిడిపి హయాంలో శాశ్వత పరిష్కారం లేదు. ఎఐఐబి ఆర్థిక సాయంతో రూ.162 కోట్లతో మంగళంపాడు చెరువులో సమ్మర్ స్టోరేజి నిర్మాణం చేపట్టారు. అక్కడనుంచి ఓవర్‌హెడ్ ట్యాంకుల ద్వారా నీరివ్వాలని ప్రణాళిక రూపొందించారు. రెండేళ్ల క్రితం మంగళంపాడు చెరువులో సమ్మర్ స్టోరేజి నిర్మాణ పనులు ప్రారంభించారు. కొంతదూరం పైప్‌లైన్ల పనులు జరిగాయి. ఇంతలో ఎన్నికలు రావడంతో వైసిపి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ఆగిపోయాయి. దీంతో రూ.162 కోట్ల ఎఐఐబి నీటి పథకం పనులు అసంతపూర్తిగానే ఉన్నాయి. అక్కడక్కడ నిర్మించిన ట్యాంకులు, సంపులు దిష్టిబొమ్మల్లా ఉన్నాయి. నీటి వనరులు పుష్కలంగా ఉన్నా నీటి ఎద్దడి నెలకొందంటే పాలకుల నిర్లక్ష్యమేనని జనం మండిపడుతున్నారు. సూళ్లూరుపేట ఎస్ఎస్ ట్యాంక్ కెపాసిటీ 750మిలియన్ లీటర్లు సామర్థ్యం. ప్రస్తుతం 355 మిలియన్ లీటర్లు సరఫరా చేస్తున్నారు. ఇది ఏమాత్రం సరిపోదు. 42 బోర్లు ద్వారా ప్రజలు నీటిని తీసుకుంటున్నారు. వేసవి ప్రత్యేక చర్యలు చేపట్టలేదు.

పుత్తూరు మున్సిపాలిటీలో

పుత్తూరు మున్సిపాలిటీలో తాగునీటి ఇబ్బందులు వర్ణనాతీతం. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లపై నీటి కోసం ప్రజలు ఆధారపడి ఉన్నారు. 15 వార్డులకు గాను 12 వార్డుల్లో మాత్రమే రోజు మార్చి రోజు నీటిని సరఫరా చేస్తున్నారు. మిగిలిన వార్డులో తాగునీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు .పుత్తూరు పట్టణ జనాభా సుమారు 40 వేల మంది కలిగి ఉన్నారు. ఇక్కడ రోజుకు 2,000 మిలియన్ లీటర్లు కావలసి ఉండగా కేవలం 1700 మిలియన్ లీటర్లు నీటిని మున్సిపాలిటీ అందిస్తుంది. 125 బోర్లు కలిగి ఉండగా అందులో 115 బోర్లు పనిచేస్తున్నాయని అధికారులు అంటున్నారు.

నాయుడుపేటలో బోర్లపైనే ఆధారం

నాయుడుపేట మూడవ గ్రేడ్ పంచాయతీ. ఇక్కడ పట్టణ జనాభా సుమారు 30 వేల మంది. నాయుడుపేట మున్సిపాలిటీలో రోజు మార్చి రోజు తాగునీరు సరఫరా చేస్తున్నారు. రోజుకి 1800 మిలియన్ లీటర్లు కావాల్సి ఉండగా కేవలం 1400 మిలియన్ లీటర్లు నాయుడుపేట మున్సిపాలిటీ ప్రజలకు సరఫరా చేస్తుంది. ఈ నీళ్లు ఏమాత్రం సరిపోవటం లేదు. వేసవికాలంలో బోర్లు కాలిపోవడంతో ఇక్కడ నీటి కోసం మహిళలు అల్లాడిపోతున్నారు. ప్రధాన నీటి వనరులు బోర్ల మీదే ఆధారపడి ఉండడం, అమత ట్యాంకులు నిర్మించకపోవడం తాగునీటికి సమస్యకు ఒక కారణంగా చెప్పవచ్చు. 52 బోర్ల ద్వారా ప్రజలకు తాగునీటిని అందిస్తున్నారు. మిగిలిన ప్రాంతాల్లో ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు లయన్స్ క్లబ్ ముందుంటుందని ఆ క్లబ్ సీనియర్ సభ్యుడు మురళి నాయుడు తెలిపారు. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గూడూరు లయన్స్ క్లబ్ సభ్యులు కాన్పుల వార్డులో ఉన్న బాలింతలకు బ్రెడ్లు, పండ్లు పురిటి బిడ్డలకు దుస్తులు అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు మురళి నాయుడు మాట్లాడుతూ ప్రతినెల దాతల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. మన ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు మంచి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సామాజిక బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు , వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వీరభద్రుని ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలోని కల్యాణ వీరభద్ర స్వామి ఆలయంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు తుమ్మూరు ముని మోహన్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి వారం క్రమం తప్పకుండా అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవరచుకోవాలన్నారు. దాతలు శ్రీకాంత్ రెడ్డి , ధన లక్ష్మి సాయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

మా జీవితాలు మార్చిన వ్యక్తి భూమనే..
- శ్రీనివాసులు యాదవ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దశాబ్దాలుగా తిరుమలలో ఉండి టిటిడి ద్వారా లైసెన్సులు అందుకొని వ్యాపారాలు చేసుకుని జీవనం సాగిస్తున్న తబ జీవితాల్లో వారసత్వ హక్కు గా ఇల్లు, షాపులు, హాకర్ లైసెన్సుల పేర్లను మార్చి ఎమ్మెల్యే, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మా జీవితాలలో వెలుగులు నింపారని వైసీపీ తిరుమల కార్యదర్శి శ్రీనివాసులు యాదవ్ అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుమల ఖ్యాతిని పెంచారన్నారు. ఈ సమావేశంలో తిరుమల వైసీపీ అధ్యక్షులు చిన్నముని, సురేష్ రాయల్, శ్రీధర్ రాయల్, జగదీష్, మురళి, గోవర్ధన్, పవన్, హరి పాల్గొన్నారు.

జెసి పార్టీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉమాదేవి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): జనతా కాంగ్రెస్ నుండి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా, తిరుపతి పార్లమెంటు అభ్యర్థిగా మల్లంపల్లి ఉమాదేవిని బరిలో నిలుపుతున్నామని ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఛార్జి సర్వేందర్ ప్రకటించారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఉమాదేవికి బి ఫారంను అందించారు. ఈ సందర్భంగా సర్వేందర్ మాట్లాడుతూ కొత్త వ్యక్తులు రాజకీయాల్లోకి రావడం వలన అవినీతి అరికట్టే అవకాశాలు ఉంటాయన్నారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం ప్రజలు ఉమాదేవి అభ్యర్థిత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఏ.మోహన రూపా, చెంగ్రాయులు, జయశంకర్, శివ, గోపీచంద్, వంశి పాల్గొన్నారు.

టిడిఆర్ బాండ్ల కుంభకోణాన్ని విడిచిపెట్టం: జనసేన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూమిని కోల్పోయిన బాధితులకు ఇవ్వాల్సిన టిడిఆర్ బాండ్లలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, ఈ కుంభకోణాన్ని విడిచి పెట్టే ప్రసక్తే లేదని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో కూటమి పార్టీలతో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల వ్యవహారంలో రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీలక్ష్మి టిడిఆర్ బాండ్ల విషయమై తగిన వివరణ పంపాలని గత నెలలో ఆదేశాలు జారీ చేసిన ఇప్పటివరకు, టిడిఆర్ బాండ్ల వివరాలను ఉన్నతాధికారులకు ఎందుకు పంపలేదని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో నరసింహ యాదవ్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలో తిరుచానూరు సిఐ శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ జగన్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్న సందర్భంగా నగదు అక్రమ రవాణా, మద్యం తరలింపు వంటి వాటిని క్షుణంగా పరిశీలిస్తున్నామని సిఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ తనిఖీల్లో మంగళం ఔట్ పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఖాట్మండు వర్సిటీతో మహిళా వర్సిటీ అవగాహన ఒప్పందం

అవగాహన ఒప్పంద పత్రాలు చూపుతున్న యూనివర్సిటీల విసిలు

ప్రజాశక్తి - క్యాంపస్ : అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్, ఐసిఎఫ్ఏఐ సంయుక్తంగా నిర్వహించిన 98వ అన్యువల్ జనరల్ మీటింగ్‌కు నేషనల్ కాన్ఫరెన్స్ హైదరాబాదులో ఈ నెల 15తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన పద్మావతి మహిళా వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి భారతి ఖాట్మండు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బోలా తప, ఖాట్మండు యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా రెండు యూనివర్సిటీల మధ్య రీసెర్చ్ కొలాబరేషన్స్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్, డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్స్ వంటి అంశాల ద్వారా రెండు యూనివర్సిటీలు ఒకదానితో ఒకటి సహకరించుకుని ఎన్ఈపి ట్వంటీ ట్వంటీ ద్వారా ఉన్న ఆబ్జెక్టివ్స్ ని ఫుల్ ఫిల్ చేసుకోవచ్చునని తెలిపారు.

డివైఈవోను కలిసిన ఉపాధ్యాయులు

డివైఇవో ప్రభాకర్ రాజుని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తరపున పుత్తూరు డివైఇవోగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్ రాజుని మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శవన్న బాలాజీ మాట్లాడుతూ ప్రభాకర్‌రాజు అంచలంచెలుగా ఎదిగి డివిజన్ స్థాయి అధికారిగా బాధ్యతలు చేపట్టడం శుభ పరిణామ మన్నారు. క్రమశిక్షణతో, బాధ్యతతో పనిచేసే ప్రతి ఒక్కరినీ ఉద్యోగోన్న తులు వాటి అంతట అవే వరిస్తాయనడానికి ఉదాహరణ ప్రభాకర్ రాజు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షిం చుకుందామని ప్రభుత్వ విద్యను బలోపేతం చేసుకునే దిశగా తీసుకునే నిర్ణయాలకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గట్ల సాంబిరెడ్డి , జిల్లా సహాధ్యక్షులు డాక్టర్ దేవరాజు లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దొరస్వామి, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్, చిత్తూరు తిరుపతి జిల్లాల గౌరవ అధ్యక్షుడు మేకల సుబ్రహ్మణ్యం, క్రీడా కన్వీనర్ చెన్నకేశవురెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు తేజోమూర్తి జిల్లా నాయకులు శివకుమార్ , సుబ్రహ్మణ్యం, ధనంజయలు, గజరాజన్, సుబ్రహ్మణ్యం, షణ్ముగం, బాలాజీ రమేష్ రాజు, పురుషోత్తం రాజు, సుబ్రహ్మణ్యం జయకర్, నాయకులు డివైఇవోకి శుభాకాంక్షలు తెలిపారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న అధ్యాపకులు

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మొహిదీన్ బాష అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ మొహిద్దిన్ బాష అధ్యక్షతన 16వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిరాశను వదిలి ఏదైనా సాధించగలం అనే ఆలోచనతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు శ్రమించే తత్వం తెలివైన పని తీరును అలవరచుకోవాలన్నారు. యూనివర్సిటీ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎండోమెంట్ బహుమతులు అందించడం చాలా ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ మోహన్ నాయుడు, విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ దామోదర్ నాయుడు, కళాశాల అధ్యాపకులు వెంకట ప్రసాద్, నారాయణరావు, సురేంద్ర, రమేష్ కుమార్, మాసిలమణి, చిట్టి కళావతి, మోహన్ బెహరా, రాజశేఖర్ రెడ్డి, ఈశ్వర బాబు, రమణమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి: ఎస్ఐ

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మండ లంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించా లని ఎస్ఐ చిరంజీవి కోరారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజక వర్గంలోని రామచంద్రాపురం మండ లం లోని సమస్యాత్మక గ్రామాలలో స్థానిక ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో మంగళవారం కవాతు నిర్వహిం చారు. ఎన్నికల అధికారి గుర్తించిన సమస్యాత్మక గ్రామాలు అనుపల్లి పంచాయతీలోని బీరమాకులకండ్రిగ, కొత్త వేపకుప్పం, పాత వేప కుప్పం, నెత్త కుప్పం, నెత్త కుప్పం ఎస్సీ కాలనీలు, పుల్లమ్మ నాయుడు కండ్రిగ, గ్రామాలలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగిం చు కోవచ్చని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. మండలంలో సార్వత్రిక ఎన్నికలు శాంతి యుతం గా జరగాలని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల రోజు ఎన్నికలకు ఆటంకం కలిగించే వ్యక్తులను (ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్‌లను) ముందుగా గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రమణ, శ్రీకాంత్, ధన, త్యాగ, యోబు, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

జికె పురం గురుకుల విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో జీకే పురం గురుకుల విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. గురుకులానికి చెందిన అక్షయ 902 మార్కులు సాధించింది. హెచ్ ఇసి విభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ విభాగానికి చెందిన ఎన్ పల్లవి 823 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మూడో స్థానం నిలిచింది. జూనియర్ హెచ్‌ఈసి గ్రూపులకు చెందిన పి శిరీష 452 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపల్ జయ భారతి తెలిపారు. ఈ ఘనత సాధించిన అధ్యాపకులకు విద్యార్థు లకు మండల విద్యాశాఖ అధికారి తిరుమల రాజుకు అభినందనలు తెలిపారు.

'తొమ్మిది నియోజక వర్గాల్లో అభ్యర్థులకు బీఫాం'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర వ్యాప్తంగా 9 నియోజక వర్గాల్లో నవ సోషలిజం పార్టీ తరపున సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలబడిన వారికి పార్టీ తరపున బీఫారాలు అందించామని నవ సోషలిజం పార్టీ జాతీయ అధ్యక్షులు పి.ఆనందం తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. ఈ సమావేశంలో హరిబాబు రెడ్డి, హేమాద్రి, లోకేష్, బాలాజీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం బాలాజీ

'బూటకపు హామీలు ప్రజలు నమ్మరు'

పజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి ఉమ్మడి కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు తిరుపతి ప్రజలకు బూటకపు హామీలు ఇస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మరని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం బాలాజీ పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతిలో స్థానికంగా ఉన్నవారికే సీట్లు ఇవ్వాలని భీష్మించుకున్న వారందరూ పవన్ మధ్యవర్తిత్వంతో తిరుపతి ప్రజలకు అబద్ధాలను వల్లిస్తున్నారని ఆరోపించారు. భూమన కరుణాకర్ రెడ్డి ఎన్నికల నియమావళి ప్రకటించక ముందే టిటిడి ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు, కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంపు నిర్ణయాలను తీసుకొని అమలు చేశారన్నారు. తిరుపతిని ఎంతో అభివృద్ధి చేస్తున్న భూమన అభినయ రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న టిడిపి, దాని కూటమి పార్టీల మాటలు ప్రజలు నమ్మరన్నారు. ఈ ఎన్నికల్లో వైసిపి విజయానికి కృషి చేయాలని కోరారు.

నేడు చంద్రగిరిలో బలిజ ఆత్మీయ సమావేశం

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బలిజ సంఘం నాయకులు

ప్రజాశక్తి- రామచంద్రాపురం: చంద్రగిరి మండలం తొండవాడ బైపాస్ సమీపంలోని జిబిఎస్ కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం 9 గంటలకు బలిజ, కాపు ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు బలిజ సంఘం జిల్లా నాయకుడు పసుపులేటి విజయ్ కుమార్ తెలిపారు. అనుపల్లి లో బలిజ కాపుల ఆత్మీయ సమావేశం వాల్ పోస్టర్లను మాజీ ఎంపీపీ డి బిందు మాధవి, బొడ్డు సోము రాయల్, చిట్టెం భాస్కర్, పంతల వెంకటేష్ నాయుడు, గెరికే నాగభూషణం, గజ్జల మహేష్ రాయల్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ డి బిందు మాధవి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలోని బలిజ, కాపు సామాజిక వర్గాలవారు ఈ బలిజ ఆత్మీయ సదస్సుకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బలిజ కాపు ఆత్మీయ సమావేశానికి బలిజ కాపుల ముద్దుబిడ్డ మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మండలంలోని నెన్నూరు బలిజపల్లి, పివిపురం పరమాల, రాయల చెరువు పేట, చిట్టత్తూరు, తిమ్మరాజు పల్లి , నెత్తకుప్పం, బొప్పరాజు పల్లి, అనుపల్లి గ్రామాలలోని బలిజ, కాపు నేతలు అందరూ భారీ సంఖ్యలో ఈ సమావేశానికి హాజరు కావాలని బొడ్డు మధు రాయల్ కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డు మధు రాయల్, బొడ్డు శేఖర్, ఎం వేణుగోపాల్, ఎల్ రూపు రాయల్, బట్టే మునుస్వామి, అప్పన కుమార్, పి చిట్టిబాబు, ప్రభాకర్ రాయల్ పాల్గొన్నారు.

29 మంది వలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పలు పంచాయతీలకు చెందిన 29మంది వాలంటీర్లు తమ వ్యక్తిగత కారణాలవల్ల రాజీనామా చేస్తున్నట్లు సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు రాజీనామా పత్రాలను అందజేశారని ఎంపీడీవో నారాయణ తెలిపారు. కందూరు పరిధిలో 19 మంది, ఇరికిపెంట సచివాలయ పరిధిలో ఐదు మంది, సోమల-1 సచివాలయం నుంచి ఇద్దరు, 81-చిన్న ఉప్పరపల్లి, హరిజనవాడ, తెట్టుపల్లి పరిధిలో వాలంటీరు రాజీనామా సమర్పించినట్లు తెలిపారు.

శ్రీరాములు రెడ్డికి నివాళి

శ్రీరాములు రెడ్డి భౌతికకాయానికి నివాళు లర్పిస్తున్న డిప్యూటీ సీఎం

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని నందనూరు గ్రామానికి చెందిన పార్టీ(శ్రామిక వేత్త నందనూరు శ్రీరాములు రెడ్డి(92) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి మంగళవారం ఆ గ్రామానికి చేరుకొని శ్రీరాములురెడ్డి భౌతికకాయానికి పూల మాల వేసి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. డిప్యూటీ సీఎం వెంట సింగల్ విండో అధ్యక్షులు వేల్మూరు బాబు రెడ్డి, నంద నూరు సురేష్ రెడ్డి, జిల్లా రైతు అధ్యక్షులు వెంకట రెడ్డి, మాజీ ఎఎంసీ చైర్మెన్ చిన్నమ రెడ్డి, రూపకుమార్ రెడ్డి, గోవింద రెడ్డి, ఎస్ఆర్ పురం మాజీ జెడ్పీటీసీ గురవా రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం పెంపే లక్ష్యం

- ఓటర్లను చైతన్య పరచాలి: ఏపీఎం శివ

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏపీఎం

ప్రజాశక్తి-సోమల: రానున్న సార్వత్రిక ఎన్నికలలో మండలంలో ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా మహిళా సంఘాలు మహిళా ఓటర్లను చైతన్య పరచాలని ఏపీఎం శివ అన్నారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో మహిళా సంఘ సభ్యులతో ఓటు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొనేలా చైతన్య కల్పించాలన్నారు. ఓటు సద్వినియోగం చేసుకునే విధంగా సంఘ సభ్యులు ఓటర్లకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు రెడ్డమ్మ, గౌరీ, భాను, సీసీలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: నగరి పురపాలక సంఘం పరిధిలోని పోలింగ్ కేంద్రాలను, ఆర్డీవో, రిటర్నింగ్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ పోలింగ్ కేంద్రాల మౌలిక వసతులను పరిశీలించినట్లు కమిషనర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ యం.మంజునాథ్ గౌడ్ తెలిపారు. ఇంకను ఏర్పాట్లు చేయవలసిన పనులకు సంబంధించి మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకి తగు సూచనలు జారీ చేశారు.

ప్రచారాలకు అనుమతి తప్పనిసరి: జేసీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఎన్నికల ప్రచారానికి సంబంధించి అనుమతులు తప్పనిసరి అని, నామినేషన్ దాఖలు చేసే సమయం నుంచి వచ్చే ఖర్చులు అభ్యర్థుల ఖాతాలోకి రావడం జరుగుతుందని, నిఘా బృందాలు మరింత క్షుణ్ణంగా పరిశీలించటం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జేసీ ఛాంబర్లో జిల్లా రాజకీయ పార్టీల ప్రతినిధుల స్టాండింగ్ సమావేశం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఎన్నికలు అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఎన్నికల నియమావళి, నిబంధనలకు సంబంధించి, నామినేషన్ల తదితర అంశాలను రాజకీయ పార్టీ నేతలకు వివరించారు. క్షేత్ర స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా రిటర్నింగ్ అధికారిని సంప్రదించాలని సూచించారు. సమావేశంలో డిఆర్వో పుల్లయ్య, ఏఈఆర్ఓ అరుణ, బీఎస్పీ నుంచి లోకనాథం, సిపిఎం నుంచి వాడ గంగరాజు, టిడిపి నుంచి సురేంద్ర కుమార్, రాజసింహులు, గురజాల జగన్ మోహన్, వైసీపీ నుంచి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి'

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: నగర పాలక సంస్థల పరిధిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీకేష్ బి లత్కర్ నగర పాలక అధికారులను ఆదేశించారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యలు - తీసుకోవాల్సిన చర్యలపై కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు మంగళవారం వీడియో సమావేశం ద్వారా నగరపాలక అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగరంలో నీటి సరఫరాపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఎక్కడా నీటి సమస్యలు తలెత్తరాదని, మరమ్మత్తులు, ఇతర పనులను వేగంగా చేపట్టాలన్నారు. వేడి గాలులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో కమిషనర్ డాక్టర్ జె.అరుణ, ఎంఈ గోమతి, డిఈలు, ఏఈలు, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మీడియాను ఆశ్రయించిన ప్రేమజంట

మీడియాతో మాట్లాడుతున్న ప్రేమజంట

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్: ప్రేమించి పెళ్లి చేసుకున్నాం.. మతాలు వేరుకావడం తో విడదీయా లని చూస్తున్నారంటూ ఓ ప్రేమ జంట మీడియాను ఆశ్రయించింది. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ప్రేమజంట మాట్లాడుతూ పూనేపల్లికి చెందిన ముస్లీమ్‌కులానికి చెందిన మౌలాలి కుమార్తె జహ్నవి అరగొండకు చెందిన దళిత యువకుడు తిరుమలేష్ ఐదు సంవత్సరాలుగా ప్రేమించుకున్నామని మతాలు వేరు కావడంతో పెద్దలు పెళ్లికి అంగీకరించకపోవడంతో సోమవారం వివాహం చేసుకున్నట్లు తెలిపారు. మతాలు వేరుకావడంతో జాహ్నవి కుటుంబం నుంచి బెదిరింపులు, వేధింపులు పెరిగాయని మేజర్లు అయిన తమకు పోలీసులు అధికారులు రక్షణ కల్పించాలని కోరారు.

నీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి: సర్పంచ్

ప్రజాశక్తి-కార్వేటినగరం: గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత కార్యదర్శులపై ఉందని మేజర్ పంచాయతీ కార్వేటినగరం సర్పంచ్ ధనంజయవర్మ అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల నిబంధన ప్రకారం ఈవో పీఎస్ మణి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో మర్మత్తుకు గురైన మోటార్లు, పైపులైన్ల గుర్తించి వెంటనే బాగు చేసి తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఆదే విధంగా పంచాయతీకి మంజూరు అయిన 15వ వార్థిక ప్రణాళిక నిధులతో నూతన పనులు ప్రారంభించకుండా అత్యవసరమైన తాగునీటి పనులు, మోటార్ మర్మత్తులు, పైపులైన్ రిపేర్లు, తాగునీటి ట్యాంకుల మర్మత్తులు వంటి వాటికి వెచ్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం వైద్య సిబ్బంది అంబరీశరాజు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ఎండలు మండుతు ఉడటం వల్ల ఎవ్వరూ 11 గంటలపైన ఎవ్వరు బయటకు వెళ్లకూడదని, వడదె బ్బకు లోనైనట్లయితే వెంటనే ఓఆర్ఎస్ లేదా ఒక లీటరు నీటిలో చిటికెడు ఉప్పు వేసి సేవించడం మంచిదన్నారు. వృద్ధులు, చిన్న పిల్లలను తప్పనిపరిస్థితుల్లో బయ టకు తీసుకు వెళ్లేటప్పుడు తప్పకుండా గొడుగుతో పాటు తాగునీళ్లు ఉండాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు టీ.రాజేష్, కే.విజయశ్రీ, వార్డు సభ్యులు మురళీ, రత్నంరెడ్డి, పలువురు పాల్గొన్నారు.

ఘనంగా వీరేశలింగం పంతులు జయంతి

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని కీలపట్ల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు ఉపాధ్యాయులు తులసింధ దనడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ వీరేశలింగం గారు సంఘసంస్కర్త బహుముఖ ప్రజ్ఞాశాలి సాహిత్య వేత్తగా తెలుగు నాట బ్రహ్మ సమాజం హితకారిణి సంస్థ స్థాపకుడుగా ప్రసిద్ధి చెందాడని వీరేశలింగం ఆదర్శంగా తీసుకొని నేటి యువత సమాజసేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నామినేషన్‌ల స్వీకరణకు పటిష్ట బందోబస్తు

- శాంతి భద్రతలపై పోలీసులతో ఆర్‌వో సమీక్ష

పోలీసు అధికారులతో సమీక్షిస్తున్న ఆర్‌వో వెంకటశివ

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల నామినేషన్లు స్వీకరణకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జీడీ నెల్లూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటశివ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం శాంతిభద్రతలపై పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ మే13న జరగనున్న ఎన్నికల నిర్వహణకు అవసరమైన బందోబస్తు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవి, డీఎస్పీ ఇలియాస్ బాషా, పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు.

కేంద్ర భద్రత బలగాల కవాతు

ప్రజాశక్తి-సదుం: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా సదుం గ్రామాల్లో కేంద్ర భద్రతా బలగాలు ఎస్ఐ మారుతి ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. మంగళవారం నడిగడ్డ, చెరుకువారిపల్లి, అగ్రహారం, సదుం గ్రామాల వీధుల్లో రూట్ మార్చ్ చేశారు.

బాలుపల్లెలో అతిసార

- పరిస్థితిని ఆరాతీసిన జిల్లా వైద్యాధికారి రవిరాజు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని తిరుమలయ్యపల్లె పంచాయతీ బాలుపల్లెలో అతిసార చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న జిల్లా వైద్య అధికారి డాక్టర్ రవి రాజు, స్థానిక సిబ్బందితో కలిసి ఆ గ్రామానికి చేరుకున్నారు. పరిస్థితులను ఆరా తీశారు. తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించారు. పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. రక్త నమోనాను సేకరించి జిల్లా స్థాయికి పంపించాలని స్థానిక వైద్య సిబ్బందిని సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట పచ్చికాపల్లం ప్రాథమిక వైద్య అధికారి సురేఖ, స్థానిక కార్యదర్శి కేశవులు రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ట్రేడ్ లైసెన్స్‌పై ఆరోపణలు.. అవాస్తవం: హెల్త్ ఆఫీసర్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థలో ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ఫీజు దాదాపు రెండు కోట్లు స్వాహా చేశారని కొందరు చేస్తున్న ఆరోపణలు పూర్తి అవాస్తవాలని, నిరాధారమైనవని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ తెలిపారు. 2016 నుంచి ట్రేడ్ లైసెన్స్‌లను ఆన్లైన్ చేయడం జరిగిందన్నారు. 2020 నుంచి వార్డు సచివాలయాల ద్వారా ఇతర సర్వీసులను మాదిరే ట్రేడ్ లైసెన్సుల దరఖాస్తులు ఆన్లైన్‌లో ప్రాసెస్ చేస్తున్నట్లు వివరించారు. ఆన్లైన్లో డిమాండ్ జనరేట్ అయిన తర్వాత డిమాండ్ నోటీసులను లైసెన్స్‌దారులకు అందించడం జరుగుతోందని తెలిపారు. డిమాండ్ నోటీసులో ఉన్న మేరకు సదరు లైసెన్స్ దారులు నగరపాలక కౌంటర్లో ఫీజు చెల్లించి రసీదు పొందుతారని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ఈ ఏడాది డిమాండ్ రూ. 53,99,347 మాత్రమేనని స్పష్టం చేశారు. ఒక పరిస్థితుల్లో రూ.రెండు కోట్లు స్వాహా చేశారని నిరాధారమైన ఆరోపణలు చేయడం భావ్యం కాదన్నారు. నగరపాలక సంస్థ పైన, ఉద్యోగులు, అధికారుల మీద అదేవిధిగా నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్నారు. నగర పాలక ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా చేసే ఇలాంటి చర్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు.

వృత్తిపరమైన విజయాల కోసం నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: అపోలో యూనివర్సిటీ చిత్తూరులో మంగళవారం వ్యక్తిగత, వృత్తిలో విజయం సాధించడానికి శిక్షణా కార్యక్రమం సైకాలజీ విభాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ హెచ్ వినోద్ భట్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మెరుగైన వ్యక్తుల ద్వారా ధృఢమైన వ్యవస్థలు అలాగే గొప్ప దేశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. విశిష్ట అతిథి ప్రొఫెసర్ కే.అనురాధ మాట్లాడుతూ భారతదేశపు యువత చాలా ప్రత్యేకమని, వారికి అనేక దేశాలలో చాలా గొప్ప అవకాశాలు ఉన్నాయని, ఇవాళ ప్రపంచమంతా భారతదేశ యువత పైన ప్రత్యేక దృష్టి ఉందని పేర్కొన్నారు. కావున యువతి యువకులు వారి యొక్క వ్యక్తిగత నైపుణ్యం మెరుగు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుమారు 180 మంది పాల్గొన్నారు. వారిలో వివిధ సంస్థల విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యావేత్తలు నిపుణులు పాల్గొన్నారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా డాక్టర్ స్వరూప రాణి, డాక్టర్ పి.నీరజ, డాక్టర్ విజయకుమార్ వివిధ నైపుణ్యాల మీద హాజరైనటువంటి వారికి శిక్షణ అందించారు.

కార్మికులకు జీతాల్లేక..
పస్తులతోనే పండుగలు : సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో పస్తులతోనే పండుగలు జరుపుకుంటున్నారని సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవ్‌కృష్ణ, కె.వేణుగోపాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ విభాగాల్లోనూ, ఎస్వీ యూనివర్సిటీలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు చెల్లించలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. అగ్రికల్చర్, వెటర్నరీ ఫిషరీస్, ఉద్యానవన, ఎస్వీయూ ప్రొఫెసర్ రెగ్యులర్ ఉద్యోగులకు, టీచింగ్, నాన్ టీచింగ్, టైంస్కేల్, ఎన్ఎంఆర్‌లకు, హాస్టల్ ఎంప్లాయీస్‌కు బడ్జెట్లో కేటాయింపులు జరిపినా ఇప్పటివరకూ జీతాలు చెల్లించకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఎస్వీయూలో దాదాపు 3,500 మంది ఉద్యోగుల ఖాతాల్లో సగం నెల పూర్తవుతున్నా జీతాలు పడకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్వీయూలో ఉద్యోగ విరమణ చేసిన 700 మంది పింఛన్ వస్తుందో, రాదో అనే ఆందోళనలో ఉన్నారన్నారు. నగర పాలక సంస్థ పారిశుధ్య కార్మికులకు ఫిబ్రవరి, మార్చి నెలల జీతాలు ఏప్రిల్ సగం నెల దాటినా ఇంతవరకూ వేయలేదన్నారు. ఉగాది, రంజాన్, శ్రీరామనవమి పండుగలను పస్తులతో జరుపుకుంటున్నారన్నారు. తక్షణమే జీతాలు చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళనలకు పూనుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

తిరుపతిలో బిసిఇఎఫ్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి జిల్లాలోని 34 మండలాల పరిధిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న బిసి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, టిటిడిలో పనిచేస్తున్న వారికి, ఏడు విశ్వ విద్యాలయాల్లో, ఎస్‌పిడిసిఎల్ పరిధిలో పనిచేస్తున్న బిసి ఉద్యోగులకు తిరుపతిలో బిసిఇఎఫ్ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భట్టా భాస్కర్ యాదవ్, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు టి.గోపాల్ తెలిపారు. మంగళవారం తిరుపతి లీలామహల్ దగ్గర తిరుమల బైపాస్-రోడ్డులోని ఫ్లైఓవర్ పిల్లర్ నంబర్ 50 దగ్గర జిల్లా బిసిఇఎఫ్ కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. బిసి ఉద్యోగుల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా అధ్యక్షులు వల్లూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వెంకీపురం పవన్‌కుమార్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి పంకిపురం పవన్, వ్యవస్థాపక అధ్యక్షులు గిరి శ్రీనివాస్, బిసి ఉద్యో గుల సంఘం ముఖ్య సలహా దారు బాల గుర్రప్ప పాల్గొన్నారు.

రేపటి నుంచే నామినేషన్లు

- ప్రతి నియోజకవర్గంలోనూ ప్రత్యేక కేంద్రాల ఏర్పాటు
- నామిషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల ప్రక్రియకు అధికారులు సన్నద్ధమైయ్యారు. 18న గురువారం నుంచి నామినేషన్లు ప్రారంభం కానున్నాయి. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశారు. అక్కడి ఆర్‌వో నేతృత్వంలో నామినేషన్లను స్వీకరించనున్నారు.

చిత్తూరు జిల్లాలో ఆయా నియోజవర్గాలో నామినేషన్లు స్వీకరించనున్న కేంద్రాల వివరాలు ఇవే..

పార్లమెంటు నియోజకవర్గం	ఆర్‌వో	నామినేషన్ల స్వీకరణ కేంద్రం
25-చిత్తూరు	ఎస్.షన్మోహన్(కలెక్టర్)	జిల్లా కలెక్టర్ కార్యాలయం, చిత్తూరు

అసెంబ్లీ నియోజకవర్గం	ఆర్‌వో	నామినేషన్ల స్వీకరణ కేంద్రం
165-పుంగనూరు	మధుసుదన్‌రెడ్డి(స్పెషల్ డిప్యూటీ కలెక్టర్)	తహశీల్దార్ కార్యాలయం, పుంగనూరు
170-నగరి	వెంకటరెడ్డి(ఆర్‌డివో)	తహశీల్దార్ కార్యాలయం, నగరి
171-గంగాధర నెల్లూరు	వెంకటశివ(స్పెషల్ డిప్యూటీ కలెక్టర్)	తహశీల్దార్ కార్యాలయం, జీడీ నెల్లూరు
172-చిత్తూరు	శ్రీనివాసులు(జాయింట్ కలెక్టర్)	జాయింట్ కలెక్టర్ ఛాంబర్, చిత్తూరు
173-పూతలపట్టు	చిన్నయ్య, ఆర్‌డీవో	తహశీల్దార్ కార్యాలయం, పూతలపట్టు
174-పలమేనరు	మనోజ్ రెడ్డి, ఆర్‌డీవో	ఆర్డిఓ కార్యాలయం, పలమనేరు
175-కుప్పం	శ్రీనివాసులు(ఆర్‌డీవో)	తహశీల్దార్ కార్యాలయం, కుప్పం

ఎలక్షన్ కమిషన్ కళ్లు, చెవులు సూక్ష్మ పరిశీలకులు : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్
సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ ప్రక్రియ సజావుగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా జరుగుతుందా, లేదా అని పరిశీలించి రిపోర్టు చేయడానికి ఎలక్షన్ కమిషన్‌చే నియమించిన సాధారణ పరిశీలకుల ప్రతినిధిగా ఉంటారని జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ కళ్లు, చెవులు సూక్ష్మ పరిశీలకులని అన్నారు. మంగళవారం ఉదయం శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలోని శ్రీనివాస ఆడిటోరియంలో సాధారణ ఎన్నికలు 2024 నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులుగా నియమించిన వారికి ఉదయం, మధ్యాహ్నం రెండు బ్యాచ్‌లుగా మొత్తం 1200 మందికి శిక్షణ ఇచ్చారు. ముఖ్య అతిథిగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సూక్ష్మ పరిశీలకులుగా విధులు కేటాయించబడిన వారు తప్పక శిక్షణకు హాజరు కావాలన్నారు. ఎన్నికల పోలింగ్‌కు ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల శిక్షకులు రామ్మోహన్, చెన్నయ్య పాల్గొన్నారు.

మళ్లీ ఆశీర్వదించండి : బియ్యపు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : 'నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్నా.. ఏ కష్టం వచ్చినా అండగా నిలబడి ఆదుకున్నా..మరో సారి నన్ను ఆశీర్వదించండి' అంటూ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారం, ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా మంగళవారం 28, 31వ వార్డులో ఎమ్మెల్యే పర్యటించారు. నిత్యం ప్రజల్లో ఉండే తాను కావాలా, ఖర్జూర వ్యాపారిలా ఏడాదికోసారి రావడం, హైదరాబాదులో మకాం వేయడం చేసే సుధీర్ రెడ్డి కావాలో ప్రజలు తేల్చుకోవాలని సూచించారు. ఎంఎల్‌సి సిపాయి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

బొజ్జల పాలన తెస్తా : సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి
తనను రానున్న ఎన్నికల్లో గెలిపిస్తే బొజ్జల గోపాలకష్ణా రెడ్డి పాలనను తిరిగి తెస్తానని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని 15,16వ వార్డుల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సమస్యలు పోవాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపించాలని కోరారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: బంగారుపాళ్యం మండలంకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు లక్ష్మీప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ఖాదర్‌బాషా, చిన్న పలువురు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల సమక్షంలో చేరారు. వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

రేపు శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల కోటా విడుదల

ప్రజాశక్తి - తిరుమల
తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన జూలై నెల కోటాను ఏప్రిల్ 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఏప్రిల్ 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు లక్కీడిప్ లో టికెట్లు మంజూరవుతాయి. ఈ టికెట్లు పొందిన వారు సొమ్ము చెల్లించి ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవాటికెట్ల కోటాను ఏప్రిల్ 22వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, దర్శన స్లాట్లకు సంబంధించి జులై నెల కోటాను ఏప్రిల్ 22న మధ్యాహ్నం 3 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో ఉంచనుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం టోకెన్లు, 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు టికెట్లను ఆన్‌లైన్‌లో ఉంచనున్నారు. వృద్ధులు వికలాంగులకు ఏప్రిల్ 23న మధ్యాహ్నం మూడు గంటలకు, 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను విడుదల చేయనున్నారు. జులై నెల గదుల కోటాను ఏప్రిల్ 24న మధ్యాహ్నం మూడు గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 27న శ్రీవారి సేవ కోటా విడుదల చేస్తారు. ఉదయం 11 గంటలకు శ్రీవారి సేవ, మధ్యాహ్నం 12 గంటలకు నవనీత సేవ, ఒంటి గంటకు పరకామణి సేవ ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. భక్తులు ఈ విషయాలను గమనించి టిక్కెట్లు బుక్‌చేసుకోవాలని టిటిడి పేర్కొంది.

విద్య తోనే విజ్ఞానం సాధ్యం...!

ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్సీ భరత్

ప్రజాశక్తి - రామకుప్పం:
విద్యతో విజ్ఞానంతో పాటు క్రీడలతో మానసిక ఉల్లాసం సాధ్యమని చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్సీ భరత్ అన్నారు. రామకుప్పంలోని శాంతినికేతన్ వార్షికోత్సవ వేడుకలలో వారు పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను పాఠశాల కరస్పాండెంట్ ఆరేళ్ల జయప్ప అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం పట్ల వారు పాఠశాల యాజమాన్యంను, ఉపాధ్యాయ బందంను అభినందించారు. వర్షిని అనే అమ్మాయి చక్కని భరతనాట్యం చేయడంతో సభికులు అభినందించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం విజయశ్రీ

ప్రజాశక్తి- పెళ్ళకూరు:
మండలం లోని రొసనూరు, బంగారంపేట పంచాయతీలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ప్రచారం కార్యక్రమం జరిగింది. సత్యంరాజు, దేవరెడ్డి నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరస వెంకటరత్నం, రంగినేని కష్ణయ్య పాల్గొన్నారు. ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయశ్రీ మాట్లాడుతూ తనను అఖండ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపిస్తే నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలను మునుపెన్నడూ లేని విధంగా అభివద్ధి చేసి చూపిస్తానని తెలియజేశారు. రంగినేని కష్ణయ్య మాట్లాడుతూ తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వరప్రసాద్‌కు ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో సంచి కష్ణయ్య, పేరం రమేష్ నాయుడు, వట్టికొండల శేఖర్ నాయుడు, దార్ల రాజేంద్ర, నూతలపాటి ప్రసాద్ నాయుడు, హరి నాయుడు, యుగంధర్, మోహన్ నాయుడు, కందముడి శివకుమార్, సిద్ధు నాయుడు, వెంకట సుబ్బయ్య, వేలూరు రమణయ్య, మారాబత్తిన రామకష్ణ, ప్రసాద్‌రాజు, పరశురాం, మారాబత్తిన గురవయ్య, కే.సురేష్, పోలయ్య, ఆరూరు సుబ్రహ్మణ్యం, డి.సుబ్రహ్మణ్యం, గణేష్ పాల్గొన్నారు.

పచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విజయశ్రీ

సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే
అభ్యర్థి మార్పు?

ప్రజాశక్తి-సత్యవేడు:
సత్యవేడు టిడిపిలో రాజకీయ పరిణామాలు సరవేగంగా మారుతున్నాయి. ప్రస్తుతం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కొనసాగుతున్న అదిమూలంకు బిఫామ్ ఇచ్చే విషయంలో టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పునరాలోచనలో పడ్డట్టు విశ్వసనీయ సమాచారం. సత్యవేడు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదిమూలం పేరును ప్రకటించి దాదాపు నెలరోజులు కావస్తున్న ఎన్నికల ప్రచార పర్వం ఊపందుకోలేదు. దీంతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదిమూలం పేరును ప్రకటించడం పట్ల నియోజకవర్గంలోనే అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిరసనకు దిగారు. ఈ నేపథ్యంలో సత్యవేడులో జరుగుతున్న రాజకీయ పరిణామాలు తెలుసుకున్న రాష్ట్ర హైకమాండ్ తాజాగా ఆదిమూలంను పక్కనపెట్టి మళ్లీ మాజీ ఎమ్మెల్యే హేమలత కుమార్తె డాక్టర్ హెలెన్‌కు ఇక్కడ ఎన్నికల బరిలో దింపడానికి టిడిపి అధినాయకత్వం దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఇందులో భాగంగానే బుధ, గురువారాల్లో సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ హెలెన్ పేరును అధికారికంగా ప్రకటించే అవకాశాలు మెండుగా ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం.